Volume V - Issue III
March 2022

UESI తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## ఎక్సలెన్స్

సంపాదకీయం

# దినదినాభివృద్ధి

ఈ పోటీ ప్రపంచంలో వారి రంగంలో రాణించని వ్యక్తులకు, సంస్థలకు స్థానం లేదు. అందుకనే మనం ఎల్లప్పుడూ ఎదుగుదల, విజయం, కీర్తి గురించి ఆలోచిస్తూ కలలు కంటాము. వాటిని సాధించడానికి వ్యక్తిగతంగా, విద్యాపరంగా, వృత్తిలో కష్టపడతాం. చాలా మంది ఎక్సలెన్స్‌ను కోరుకుంటారు కాని దాన్ని సాధించడానికి, కష్టపడరు, కృషి చేయడానికి సిద్ధంగా ఉండరు. కొంతమందికి అన్ని స్థాయిలలో ఎలా విజయం, ఎక్సలెన్స్ సాధించాలో తెలియదు.



కోలిన్ పావెల్ మాట్లాడుతూ, “మీరు పెద్ద విషయాల్లో ఎక్సలెన్స్ సాధించాలనుకుంటే, మీరు చిన్న విషయాల్లో అలవాటును అభివృద్ధి చేసుకోండి. ఎక్సలెన్స్ కూడా దీనికి మినహాయింపు కాదు, ఇది ప్రబలంగా ఉన్న వైఖరి.”

ఒక ధనవంతుడు తన సంపద నిర్వహణను తన సేవకులకు ఇచ్చాడు. అతను మొదటి సేవకునికి ఐదు తలాంతులను (కాసులు లేక డబ్బు), రెండవ సేవకునికి రెండు తలాంతులను, మూడవ దానికి ఒక తలాంతును ఇచ్చాడు. సేవకుల్లో ఇద్దరు నిధులతో వ్యాపారం చేయడం ద్వారా 100 శాతం రాబడిని సంపాదిస్తారు, కానీ మూడవ సేవకుడు డబ్బును భూమిలో దాచి ఏమీ సంపాదించడు. ధనవంతుడు తిరిగి వచ్చి, డబ్బు సంపాదించిన ఇద్దరికి బహుమతి ఇస్తాడు, కాని ఏమీ చేయని సేవకుడిని కఠినంగా శిక్షిస్తాడు.

దేవుడు ప్రతి వ్యక్తికి వివిధ రకాల తలాంతులను ఇచ్చాడు. ఆ తలాంతులను మన చదువులలో, చేసే పనిలో, ఆయన సేవలో ఉపయోగించాలని ఆశిస్తున్నాడు. ఆ తలాంతులను ఒక క్లోసెట్ షెల్ఫ్‌లో ఉంచడం మరియు వాటిని విస్మరించడం ఆమోదయోగ్యం కాదు. ముగ్గురు సేవకుల వలె, మనకు ఒకే స్థాయి తలాంతులు ఇవ్వలేదు. దేవుడు మన నుండి ఆశించే ప్రతిఫలం మనకు ఇవ్వబడిన తలాంతులకు తగినదే. ఒక తలాంతులను పొందిన సేవకుడు ఐదు తలాంతుల లక్ష్యాన్ని చేరుకోవడంలో విఫలమయ్యాడని ధనవంతుడు కోప్పడలేదు కానీ అతను ఇచ్చిన దానితో ఏమీ చేయకుండా ఉన్నందువల్లే కోప్పడ్డాడు. దేవుడు మనకు తలాంతులలో నైపుణ్యాలు, సామర్థ్యాలు, కుటుంబ సంబంధాలు, సామాజిక స్థానాలు, విద్య, అనుభవాలు, ఎన్నో ఇచ్చాడు. దేవుడు మనకు ఇచ్చిన వాటిని దేవుని సంకల్పాల కోసం మనం ఉపయోగించుకోవాలి. ఉత్పాదకత లేని సేవకుని వలె మనకు ఇవ్వబడిన వాటిని వృద్ధిపరచుకోకుండా వృధా చేయకూడదు.

ఎక్సలెన్స్ అనేది అత్యుత్తమంగా ఉండటం, మెరుగైనదిగా ఉండటానికి ప్రయత్నించడం. ప్రజలు ఎక్సలెన్స్‌తో జన్మించరు. కష్టపడి పనిచేయడం, స్మార్ట్ వర్క్ ద్వారా అనతికాలంలో ఎక్సలెన్స్ సాధిస్తాం.

ఎక్సలెన్స్, సక్సెస్ ఒక్కటేనా? రైజింగ్ అబౌట్ ది క్రౌడ్‌లో బ్రియాన్ హార్పర్ ఇలా చెబుతారు. “విజయం అంటే ‘ఉత్తమమైనది’. ఎక్సలెన్స్ అంటే ‘మీ ఉత్తమమైనది’. విజయం అంటే చాలామందికి, అందరికంటే మెరుగ్గా ఉండటం. ఎక్సలెన్స్ అంటే మీరు నిన్నటి కంటే రేపు బాగుండటం. విజయం అంటే ఇతర వ్యక్తుల విజయాలను, సాధించిన ఘన కార్యాలను మించిపోవటం అనుకొంటారు. ఎక్సలెన్స్ అంటే “మీ సామర్థ్యమంతటితో మీరు సాధించే మీ బెస్ట్.” ఎక్సలెన్స్‌ను కోరుకోవడం అంటే దేవుని మహిమ కోసం మనకున్న శక్తి సామర్థ్యాలన్నిటితో బెస్ట్ సాధిస్తూ ఇంకా మెరుగుపరచుకొనే ఉద్దేశ్యంతో ఉత్తమంగా పనిని చేయడం. మనుషుల మెప్పుకోసం, ఎవరో చూస్తున్నారనో, సొంత మహిమ, గొప్పల కోసము సాధించేది కానేకాదు.

ఎక్సలెన్స్ జీవితంలోని ప్రతి అంశంలో తనను తాను మెరుగుపరుచుకునే దశలవారీ ప్రక్రియ. ఈ ప్రక్రియ కష్టమైనది మరియు సహనం అవసరం అయినప్పటికీ, దేవున్ని మహిమపరచాలనుకునే వారికి, విజయవంతమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలనుకునే వారికి ఇది ప్రయోజనం చేకూరుస్తుంది. పనితీరును నిరంతరం మెరుగుపరచడమే వ్యక్తిగత ఎక్సలెన్స్. తద్వారా మీరు మీ జీవితంలోని కుటుంబం, విద్య, కెరీర్, ఫైనాన్స్, సంబంధాలు, పరిచర్య మొదలైన ప్రతి అంశాన్ని మెరుగుపరచుకోవచ్చు. అంతేకాని, ఒక్కరోజులోనే అనుకున్నది సాధించాలని అనుకుంటే పొరబాటు. బైబిల్ కూడా “మంచి నేలను విత్తబడినవారు, వాక్యము విని, దానిని అంగీకరించి ముప్పదంతలు గాను అరువదంతలుగాను నూరంతలుగాను ఫలించువారని చెప్పెను” (మార్కు 4:20). కాబట్టి మనం కూడా జీవితంలోని అన్ని కోణాలలో దినదినాభివృద్ధి చెందుతూ దేవునికి మహిమను తీసుకువద్దాం.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume V - Issue III, March 2022
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| పైకి... పైపైకి | 4 |
| CALL TO EXCELLENCE | 6 |
| ఉదాసీనత | 8 |
| సాధనతోనే సాధ్యం | 10 |
| కాస్త సృజనాత్మకంగా... కాస్త నైపుణ్యంగా | 14 |
| దానియేలు | 21 |
| సంక్షోభంలో ముందుకేలా? | 23 |
| డా.కె.శారా నాగేశ్వరి | 25 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt. Dept. Secretary: Mr. T. Nani Babu, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765
**Note:** This account is only for VV & Literature purchases


### Themes for

Apr'22 - The Cross of Christ
May'22 - The art of removing and creating habits

Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు




## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**

విద్యార్థులకు - రూ. 150/-

గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-

# పైకి,,, పైపైకి

– ఏ. యస్. ఐజాక్

నేను ఎక్కలేనంత యెత్తయిన కొండ పైకి నన్ను ఎక్కించుము (కీర్తన 61:2).

వారు తన కుమారుని సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను (రోమా 8:29).

నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీ యందేర్పడు వరకు మీ విషయమై నాకు ప్రసవవేదన కలుగుచున్నది (గలతీ 4:19).

ప్రేమ కలిగి సత్యము చెప్పుచు క్రీస్తు వలె ఉండుటకు మనమన్ని విషయములలో ఎదుగుదము (ఎఫె 4:15).




**పై వచనాల్ని బట్టి క్రైస్తవ జీవితంలో నిత్యమూ ఎదుగుతూ ఉండాలి, ఆధ్యాత్మిక ఎత్తులోకి వెళ్లాలి. ప్రతిదినం ఆత్మలో బలపడుతూ, విశ్వాసమందు స్థిరపరచబడుతూ, ప్రేమలో వేరుపారుతూ మన ప్రభువు వలె మార్చబడుతుండాలి. అలా ప్రభు స్వారూప్యంలోకి మారడం మన జీవిత లక్ష్యమైయుండాలి. అయితే, అది అంత సులభం కాదు. ఓ శిశువు పుట్టిన తర్వాత ఎదుగుతుండాలంటే బలమైన ఆహారం, స్వచ్ఛమైన గాలి, శరీరానికి వ్యాయమం ఎంతైన అవసరం.**

**క్రైస్తవ జీవితం ఓ పరుగు పందెంలాంటిది. ఓ క్రీడాకారుడు పరుగు పందెంలో గెలవాలంటే కఠోరమైన సాధన, బలమైన ఆహారం, మితమైన వస్త్రాలు, చక్కటి క్రమ శిక్షణ అవసరం. విశ్వాస జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లకుండ సోమరితనం, నిర్లక్ష్య/నిర్లిప్త వైఖరి, చెడు సహవాసం, శరీర వాంఛలు, లోకంలోని అనేక ఆకర్షణలు మనలను ప్రభావితం చేస్తాయి.**

భక్తుడైన దానియేలు జీవితంలో ఎన్నో సవాళ్లను, భయంకరమైన తుఫానులను, మరణాపాయ పరిస్థితులు ఎదుర్కొన్నాడు. వాటిలో ఎలా విజయం సాధించి దేవునికి బహు ప్రియుడుగా జీవించాడో పరిశీలిద్దాం.

దానియేలు ఎదుర్కొన్న మొదటి సవాలు "రాజు భుజించు భోజనాన్ని తినే అవకాశం". సహజంగా మనం చూస్తే, ఏ యువకుడైనా దానిని గొప్ప అవకాశంగా భావిస్తాడు. కాని దానియేలు విగ్రహ అర్పితమైన అహారాన్ని తింటే అది తన దేవుని విస్మరించినట్లుగాను, దర్శనాన్ని కోల్పోయినట్లుగాను, తన పరిశుద్ధ పిలుపును మరచినట్లని ప్రగాఢంగా నమ్మాడు. కాబట్టి తన దేవుని, ఆయన ఆజ్ఞలను స్మరణకు తెచ్చుకొని తన్ను తాను అపవిత్రపరచుకొనకూడదని హృదయంలో దృఢ నిశ్చయం చేసుకొన్న కారణాన, ఆ భయంకరమైన శోధనను ఓ యువకుడిగా జయించాడు.



తర్వాత బబులోనులోని జ్ఞానులందరిని సంహరించాలని రాజు ఆజ్ఞాపించాడు. అందులో దానియేలు, షద్రక్, మేషాకు, అబేద్నెగో ఉన్నారు. ఆ ప్రాణ ముప్పును దానియేలు సమయస్ఫూర్తితో, వివేచనతో, కడు జాగ్రతతో నివారించగలిగాడు. తాను, తన మిత్రులందరు కలిసి ఏకమనసుతో, భారంతో ప్రార్థన చేసారు. అప్పుడు దేవుడు కల భావాన్ని తెలియజేసాడు. కాబట్టి ఎటువంటి సవాలునైనా ప్రార్థన ద్వారా సంఘటితంగా ఎదుర్కొని జయం సాధించగలమనునది మనం నేర్చుకోవాల్సిన అమూల్యమైన పాఠం.

తర్వాత నెబుకద్నెజరు నిర్మించిన విగ్రహాన్ని పూజించమని ఆజ్ఞాపించినప్పుడు, ఆ నలుగురు యువకులు ఆ సంకట స్థితిని ఎదుర్కొని విజయాన్ని సాధించిన తీరు అమోఘం. తాము నమ్మిన దేవుడు సజీవుడని, విగ్రహానికి తాము నమస్కరింపమని నిర్ద్వంద్వంగా, నిర్భయంగా ప్రకటించారు. వాళ్ల దృష్టి భౌతిక సంబంధమైన జీవం మీద మాత్రం లేదు కాని తమ్మును అగ్ని గుండం నుండి కాపాడగలిగే దేవుని మీద పెట్టారు.

గొల్యాతు ఎదురుగా నిలబడి భయపెడుతూ గొప్ప సవాలు విసిరినప్పుడు, సౌలు మరియు మిగతా సైన్యాధిపతులు యుద్ధరంగం నుండి పారిపోయారు. వాళ్ళ దృష్టంతా గొల్యాతు ఎత్తు, కవచం, కండరాలపై ఉన్న కారణాన భయకంపితులైనారు. కాని 17 ఏండ్ల బాలుడు గొల్యాతు ఎత్తును, బలాన్ని, రూపు రేఖల్ని, బెదిరింపులను లెక్కచేయక, సైన్యముల కధిపతియగు జీవం గల దేవుని వైపు చూసి, అసాధారణ ధైర్యసాహసాల్ని కనపరచి భయంకరుడైన గొల్యాతును ఒక్క దెబ్బతో కొట్టి చంపాడు. తాను అందరు ఉపయోగించే కత్తిని, ఈటెను ఉపయోగించలేదు. "ఇవి నాకు వాడుక లేవు" అని సౌలు ఇచ్చిన కవచాన్ని, ఆయుధాలను తిరస్కరించాడు.




అలాగే మనం కూడ పరిస్థితులు ఎంత భయంకరంగా, విషమంగా, ప్రతికూలంగా ఉండినా వాటిపైన మనసు పెట్టక, మన విశ్వాసానికి కర్తయు దాని కొనసాగించువాడైనా యేసు వైపు చూస్తూ మన విశ్వాస జీవితంలో ముందుకు సాగాలి. మన ఆయుధాలు - విశ్వాసం, ప్రార్థన, వాక్యం, ప్రేమ, క్షమాపణ, సహనం, సత్యం. మనం వీటిని ధరించుకొని ఆయనిచ్చే బలంతో ఆటంకాలను/అవమానాలను ధైర్యంగా ఎదుర్కొంటే ఆధ్యాత్మిక ఎత్తులోకి ఎక్కగలం (2 కొరి 10:2-4, ఎఫెసీ 6:10-18, 1 యోహా 5:4).

ప్రియులారా, దానియేలు, దావీదు జీవితాల్ని అదర్శంగా తీసుకొని అడుగడుగునా మనకు ఎదురయ్యే శోధనలను, సమస్యల్ని అధిగమిస్తూ ఆధ్యాత్మిక ఎత్తుల్లోకి ఎగబాకుతూ జయశాలులముగా జీవిద్దాం.

**ఏ. యస్. ఐజాక్,** మహబూబ్‌నగర్

# CALL TO EXCELLENCE

- Alpha VS Kumari




Throughout the Bible, we are constantly being called to excellence. The pursuit of excellence is one of the principles we should live by as children of God. There are plenty of specific Bible verses about excellence.However, just the simple call to be the image bearers of God is a call to excellence in itself. Because God does nothing short of excellence himself. Therefore, we should always be striving to be excellent too. Being excellent at what we do will point back to the one who gave us the ability to do our work. It will bring glory to God, as well as show those around us the love of Christ.

A person of excellence is a positive influencer, empathetic individual and an excellent communicator. The book of Proverbs has a lot to say about women. Proverbs 31: 10-31, speaks about

a virtuous woman. She is a woman of strong character, great wisdom, great compassion and posses many skills. She is also a manufacturer, importer, manager, relator, farmer, sea mistress and merchant. Above all she is an excellent wife and mother. Her strength and dignity don't come from amazing achievements. They are a result of her reverence to God.

In our society, where physical appearance counts so much, it may surprise us to realize that her appearance is never mentioned. Her attractiveness comes entirely from her character. The woman described in this chapter has outstanding qualities like fear of God, respect for spouse, foresight, hard work, encouragement care for others, concern for the poor and wisdom in handling money.

She is a composite portrait of an excellent woman. See her as an inspiration to be all you can be. We can't be just like her, but we can learn from her industry, integrity and resourcefulness. As we see in Mark 7:37, that Jesus did everything well. He is the perfect model of good works. Let us look to Him as our model and do everything with same kind of excellence as Jesus did with the help of the Holy Spirit.



References

1. Chronological Life Application Study Bible.

2. Matthew Henry Bible Commentary.

**Dr. ALPHA V. S. KUMARI**
M.A. M.Ed. PH.D.
Retired Principal, T.S.M.S. VELDHI.
Working committee member, Warangal.



# ఉదాసీనత

– వంగూరి సురేష్

ఇటాలియన్ వయోలిన్ వాద్యకారుడు నికోలో పగనిని (1782–1840)... చాలా పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు... వాళ్ళందరి ముందు నిలబడి ఒక సంక్లిష్టమైన, సంగీతాన్ని ప్లే చేస్తున్నాడు. సడన్‌గా అతని వయోలిన్‌లోని 'ఇ స్ట్రింగ్' ఊడిపోయింది. లోలోపల కొంచెం కంగారు పుట్టింది. నుదుట చెమట పట్టింది. అయితే పగనిని తన వయోలిన్ వాయించడం ఆపలేదు. మిగిలిన మూడు తీగలతో తన ప్రదర్శన కొనసాగించాడు. కొద్దిసేపటికి 'ఎ స్ట్రింగ్' తెగింది. పగనిని ఆపలేదు. మిగిలిన రెండు తీగలతోనే వాయిస్తూ ఉన్నాడు. ఊహించని విధంగా 'డి స్ట్రింగ్' కూడా తెగిపోయింది. పగనిని ఏ మాత్రం చలించలేదు. మూడు తీగలు వేలాడుతున్న వయోలిన్ వాయిస్తూ, చాలా స్థైర్యంగా మిగిలిన ఒకే ఒక్క 'జి స్ట్రింగ్' తో తన కష్టతరమైన సంగీత ప్రదర్శన పూర్తి చేసాడు.

హాలంతా చప్పట్లతో మారుమ్రోగిపోయింది. 'వన్స్ మోర్' అంటూ ప్రేక్షకులు కేకలేస్తున్నారు. 'ఇంత కష్టమైన కంపొజిషన్... ఏదోలా గండం గట్టెక్కాం... ఇప్పుడు మళ్ళీ ఒన్స్ మోరా...' అంటూ ప్రశ్నార్థకంగా చూసాడు కన్సర్ట్ కండక్టర్. పగనిని తన వయోలిన్ని పైకెత్తి అందరికీ చూపించాడు. ఒక మూడు వేలాడుతున్న తీగల్నీ, ఒకే ఒక్క తీగ మిగిలిన వయోలిన్నీ చూసిన ప్రేక్షకులు ఒన్స్ మోర్ అని అడగటం భావ్యం కాదులే అని తమ కేకలు విరమించుకున్నారు.

పగనిని ప్రేక్షకులను చూసి చిరునవ్వుతూ "పగనిని...అండ్ వన్ స్ట్రింగ్!" అంటూ బిగ్గరగా ప్రకటించాడు. లెట్స్ బిగిన్! అన్నట్టుగా కన్సర్ట్ కండక్టర్‌కి సైగ చేసాడు. తన వయోలిన్ని తన గడ్డం కింద ఉంచి, ఆ ఒక్క తీగతో మళ్లీ వాయించాడు. ప్రేక్షకులూ తోటి సంగీతకారులూ విస్మయంగా చూస్తూ ఉండిపోతే, పగనిని తన సంగీత ప్రదర్శన మరోసారి పూర్తి చేసాడు.

దేవుడు సృష్టిని చేసినప్పుడు, తాను చేసిన ప్రతి పనినీ చూసుకుని గుడ్ అన్నాడు. దేవుడు ఏ పనిచేసినా అనాలోచితంగా, అరాకొరాగా చేయడు. హడావిడిగా చవకబారుగా మొక్కుబడిగా చేయడు. తన ప్రతి పనీ తన స్వభావానికి, తన స్థాయికి తగట్టుగా ఉండాలి. లేనట్లయితే ఆ పని చేయడు. తన పనిని తానే సర్టిఫై చేసుకుంటాడు. మనం దేవుని పోలికలో చేయబడ్డాం. మనం ఎక్సలెన్స్‌ను వెంటాడడం అలవర్చుకోవాలి. మనం అన్ని విషయాల్లో 'బెస్ట్' గా ఉండాలి. ప్రతి పనీ 'బెస్ట్' గా చేయాలి. తూతూ మంత్రంగా పనులు చేయటం క్రైస్తవునికి తగదు. ఒక విద్యార్థిగా ఎక్సలెంట్‌గా చదవాలి. ఒక ఉద్యోగిగా ఎక్సలెంట్‌గా పని చేయాలి.

విశ్వాసి సాధారణంగా (mediocre) గా ఉండకూడదు. విశ్వాసి ఎదగాలి, పరిణతి చెందాలి. శ్రేష్ఠమైన కార్యాలు వివేచించాలి. ప్రేమలో ఎదగాలి. తెలివిగా ఉండాలి. సకల విధాలైన అనుభవజ్ఞానం కలిగియుండాలి. అంతకంతకూ అభివృద్ధి చెందాలి (ఫిలిప్పీ 1:9-11). మనం ప్రతి విషయంలోనూ ఎక్సెల్ అవ్వాలి. విశ్వాసంలో, ఉపదేశంలో, జ్ఞానంలో, శ్రద్ధాసక్తులలో, ప్రేమలో, దాతృత్వంలో రాణించాలి (2 కొరింథీ 8:7). దేవుని సంతోషపరిచే విషయంలో అంతకంతకూ అభివృద్ధిచెందాలి (1 థెస్స 4:1). ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి మీద మనసు పెట్టండి అని వాక్యం ప్రోత్సహిస్తోంది (ఫిలిప్పీ 4:8).

ఒక వైపు క్రైస్తవేతర రైటర్స్, సినీ యాక్టర్స్, స్పోర్ట్స్ పీపుల్... రకరకాల ప్రజలు తమ తమ రంగాల్లో అద్భుతంగా రాణిస్తుంటే, మరో వైపు విశ్వాసులు అన్ని విషయాల్లో ఉదాసీనంగా ఉండటం చాలా విచారకరం. యోసేపు, దానియేలు, షడ్రక్ మెషెక్ అబేద్నెగోల 'సమర్థత' దేశమంతటా మారుమ్రోగింది. వీళ్ళ జీవితాలు చదువుతుంటే మనకు చీమకుట్టి నట్టయినా లేదెందుకు? వివిధరంగాల్లో అద్భుతంగా రాణించి, ఉన్నత స్థానాన్ని చేరుకున్న విశ్వాసులేరీ? కనబడరే? మనం చదువుల్లో, జాబ్స్‌లో, గేమ్స్‌లో, కళలలో, బిజినెస్‌లో ఎందుకు ఎక్సెల్ అవ్వలేకపోతున్నాం?



ఎందుకంటే, బెస్ట్‌గా ఉండాలని, ఎక్సెల్ అవ్వాలని మనం ఏనాడూ అనుకోవట్లేదు గనుక. అది దేవునికి మహిమకరంగానూ, ఇతరులకు సాక్ష్యార్థంగానూ ఉంటుందని చెప్పినా కూడా మనకి నచ్చటం లేదు గనుక. నిష్క్రియాత్మకంగా, నిష్ఫలంగా, నిష్ప్రభావంగా, స్తబ్దంగా, ఉదాసీనంగా ఉండటం మనకు అలవాటైపోయింది గనుక. పైపెచ్చు అలా ఉండటమే 'ఆధ్యాత్మికత' అనే భ్రమలో ఉన్నాం గనుక.

**వంగూరి సురేష్,** ఐటినెరంట్ బైబిల్ టీచర్, విజయవాడ



# సాధనతోనే సాధ్యం

– ఎస్. ఈశ్వర్

సంధ్యా సమీరాలు ఆహ్లాదంగా తాకుతున్నాయి. ఆ క్యాంపస్ స్టూడెంట్స్ తోనూ, గ్రాడ్యుయేట్స్ తోనూ సందడిగా ఉంది. అందరూ ఆప్యాయంగా పలకరించుకుంటున్నారు. మోజెస్ అన్న మెసేజ్ కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. ఆర్యన్ మాత్రం మౌనంగా ఉన్నాడు. మనసులో ఎన్నో ఆలోచనలు.!

తన లక్ష్యం... కెరీర్లో ఉన్నత స్థానానికి చేరుకోవాలని, దేవునిరాజ్యం కోసం గొప్పగా పనిచేయాలని, ఇదే దేవుడు తన పట్ల కలిగిన ఉద్దేశ్యం అని గట్టి నమ్మకం. తన మనసు పలకపై ఈ విధంగా రాసుకున్నాడు.

"నా ఆరాటానికి ఆకాశం గొడుగుపట్టాలి.
నా గమ్యం చేరడానికి సాధన చేయాలి
పరలోకపు దేవుడు దానిని సుసాధ్యం చేయాలి."

ప్రస్తుతం, నిరాశ అలుముకున్న సమయం. డాడ్ మరణం, ఆర్థిక సమస్యలు, నమ్మినవారు చేస్తున్న గాయాలు, ఎంకరేజ్ చేస్తారనుకున్నవారు చేసే హేళనలు, ఇంట్లో సమస్యలు...ఇవన్నీ గుర్తొస్తూ అతన్ని కలవరానికి గురి చేస్తున్నాయి. ఒకవైపు లక్ష్యం, మరోవైపు శ్రమలతో అలిసిన జీవితం. ఎవరెస్ట్ ఎక్కాలనుకున్నవాడ్ని వెనక్కి లాగి గోతిలో పడేసినట్లుగా ఉంది. నాకే ఎందుకిలా జరుగుతోంది? అనుకుంటూ

కృంగిన మనసుతో చెమ్మగిల్లిన కళ్ళను తుడుచుకుంటుండగా...

"కృంగిపోకు నేస్తమా...క్యారవాన్ వస్తోంది."

హాలంతా ఒక్కసారిగా మార్మోగింది. మోజెస్ అన్న మెసేజ్ స్టార్ట్ అయింది. ఆర్యన్ ఆసక్తి కనపరిచాడు.

"ఈ వ్యక్తిని చూడండి. ఇతనిపై సొంత అన్నదమ్ములే అసూయపడ్డారు. ద్వేషంతో చంపాలనుకున్నారు. పెద్ద గొయ్యిలో పడేశారు. కానీ అతని దర్శనం ఏమాత్రం చెక్కుచెదరలేదు. దేవుని ప్రణాళిక మారలేదు. అని జోసెఫ్ లైఫ్ స్టోరీ ని చెప్పసాగాడు. నీవు ఏ శ్రమల గోతిలో ఉన్నా, మరే క్రైసిస్ లో ఉన్నా అది టెంపరరీ మాత్రమే. ఇవన్నీ నీలోని సామర్థ్యాన్ని పెంచడానికే. ఇదిగో క్యారవాన్ వస్తోంది. దేవుని ప్రణాళిక వైపు నడిపించబోతోంది."

ఇది వింటున్న ఆర్యన్ మనసులో మనోధైర్యం చిగురించింది.

మోజెస్ అన్న కంటిన్యూ చేస్తూ...

"జోసెఫ్ ఒంటిరి అయ్యాడు. తన జర్నీలో ఫ్యామిలీ మరియు ఫ్రెండ్స్ ఎవ్వరూ తోడుగా లేరు. జస్ట్ జోసెఫ్ అండ్ దేవుడు. జోసెఫ్ లైఫ్ ఒక్కరాత్రిలో మారిపోలేదు. తన శ్రమల్లో కృంగిపోక పనిలో నిమగ్నమయ్యాడు. బానిస నుండి ఈజిప్ట్ గవర్నర్‌గా ఎదిగాడు. "తన పనిలో నైపుణ్యం గలవాడిని చూశావా? అల్పులైన వారు ఎదుట కాదు, అతడు రాజుల ఎదుటనే నిలుస్తాడు." (సామెతలు 22:29). అంటూ జోసెఫ్ 'ఎక్సలెన్సీ' గురించి బోధించసాగాడు. So,

Excellence is not an act but a habit (Aristotle)

Excellence is not a Skill. It is an Attitude (Ralph Marston)

అంటూ గంభీరంగా చెప్పసాగాడు. మరోసారి హాలంతా చప్పట్లతో మార్మోగింది.

జోసెఫ్ జీవితం ఆర్యన్ హృదయాన్ని లోతుగా తాకింది. తన మనసుని కమ్మిన నిరాశా మేఘాలు ఒక్కసారిగా విడిపోయాయి.

మోజెస్ అన్నను కలిసి, ఇంకా కొన్ని విషయాలు తెలుసుకుంటే బాగుండు అని అనుకొనే లోపే... మెల్లగా ఆర్యన్ భుజంపై చేయి వేస్తూ, "హాయ్ తమ్మి" అని పలకరించాడు మోజెస్ అన్న. ''నిన్ను చాలా సేపటి నుండి గమనిస్తున్నాను. సమస్యలో ఉన్నట్టున్నావ్?"

"ఔను అన్న... చీకటి దారిలో వెలుగుజాడను అన్వేషిస్తున్నట్టుగా ఉంది నా పరిస్థితి. కానీ ఇప్పుడు కొంచెం ఆదరణ కలిగింది." అంటూ తన పరిస్థితి గురించి వివరంగా చెప్పి

"అన్నా.... మీరు ఈ స్థాయికి ఎలా రాగలిగారో కాస్త చెప్తారా?"

"గుడ్ తమ్మి, నా జర్నీ గురించి చెప్తాను, విను. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. జీవితంలో చాలా పరిస్థితుల గుండా వెళ్లాల్సి వచ్చింది. కొన్నిసార్లు సక్సెస్‌కి బదులు ఫెయిల్యూర్స్‌ని చవిచూశాను. డిప్రెషన్‌కి వెళ్లిన సందర్భాలు లెక్కలేనన్ని. కానీ ప్రతిసారి జోసెఫ్ లైఫ్ నన్ను ఛాలెంజ్ చేస్తూ ఉండేది. చాలా ఆదరణ పొందేవాణ్ణి. దేవుడు అందరికీ కొన్ని కృపావరాలు, తలాంతులు ఇస్తాడని, అనుదిన సాధనే మార్గమని నేర్చుకున్నాను. కాబట్టి, వాటిలో ఎక్సెల్ కావాలంటే అప్పుడప్పుడు కాక హాబీగా చేయడం మొదలుపెట్టాను. ప్రతిదినం నన్ను నేను మెరుగుపరచుకుంటూ వచ్చాను. దేవుని కృపను బట్టి నా 'డ్రీమ్' ని అచీవ్ చేయగలిగాను." అంటూ తన క్లుప్త సాక్ష్యాన్ని చెప్పాడు.

ఇదంతా విన్న ఆర్యన్‌కు అంతరంగంలో నమ్మకం, సాధించగలననే ధైర్యం మొదలయ్యాయి.

'ఇన్నాళ్లూ గాలిలో మేడలు కట్టుకుంటూ కూర్చున్నాను. ఏ పనైనా మొదలు పెడుతున్నాను కానీ, సాధన చెయ్యకుండా నిర్లక్ష్యం చేసాను. సమస్యల వైపే చూస్తూ నా లక్ష్యాన్ని అలక్ష్యం చేశాను.' అనుకొంటూ భావోద్వేగానికి లోనయ్యాడు..

ఆర్యన్ ఆత్మవిశ్వాసం నిండినవాడై, సమాధానంతో తిరిగి వెళ్తూ... మనసులో ఒక్కటే ప్రార్థన.

'నవ సమాజానికి నాయకుడయ్యేలా జోసెఫ్ లాంటి శ్రేష్టమైన ఆత్మను ఇవ్వవా ప్రభూ.!'

**ఎస్. ఈశ్వర్,** ఆర్కిటెక్ట్, మెహదీపట్నం

# వార్తలు

- ప్రపంచకప్ షూటింగ్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ షూటర్ ఇషా సింగ్ రెండో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఆదివారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో ఇషా సింగ్, రాహీ సర్నోబత్, రిథమ్ సాంగ్వాన్‌లతో కూడిన భారత జట్టు పసిడి పతకాన్ని దక్కించుకుంది.

- **జార్ఖండ్‌లోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎన్‌టీపీసీ).. కోల్ మైనింగ్ హెడ్‌క్వార్టర్స్ నిర్ణీత కాల ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.**

మొత్తం పోస్టుల సంఖ్య: 177

పోస్టుల వివరాలు: మైనింగ్ ఓవర్‌మెన్-74, మైనింగ్ సిర్దార్-103.

మైనింగ్ ఓవర్‌మెన్:

అర్హత: మైనింగ్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా ఉత్తీర్ణులవ్వాలి. డీజీఎంఎస్ జారీ చేసిన ఓవర్‌మెన్ సర్టిఫికేట్ ఉండాలి. సంబంధిత పనిలో కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలి.

వయసు: 57ఏళ్లు మించకుండా ఉండాలి.

జీతం: నెలకి రూ. 50,000 చెల్లిస్తారు.

మైనింగ్ సిర్దార్:

అర్హత: పదో తరగతి/తత్సమాన ఉత్తీర్ణులవ్వాలి. డీజీఎంఎస్ జారీ చేసిన వాలిడ్ సిర్దార్ సర్టిఫికేట్ ఉండాలి. సంబంధిత పనిలో కనీసం ఏడాది అనుభవం ఉండాలి.

వయసు: 57 ఏళ్లు మించకుండా ఉండాలి.

జీతం: నెలకి రూ. 40,000 చెల్లిస్తారు.

ఎంపిక విధానం: రాతపరీక్ష, స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.

పరీక్షా విధానం: ఈ పరీక్షని మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నల రూపంలో 100 మార్కులకి నిర్వహిస్తారు. రాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల్ని స్కిల్ టెస్ట్‌కి పిలుస్తారు. రాతపరీక్షలో సాధించిన మెరిట్ మార్కుల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది: 15.03.2022

వెబ్‌సైట్: https://ntpc.co.in

• **తెలంగాణ రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన జ్యుడీషియల్ కోర్టులు... జ్యుడీషియల్ మినిస్టేరియల్ సర్వీసెస్ పరిధిలో ఉన్న ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతుంది.**

మొత్తం పోస్టుల సంఖ్య: 591

పోస్టుల వివరాలు: స్టెనోగ్రాఫర్ -64, జూనియర్ అసిస్టెంట్-173, టైపిస్ట్-104, ఫీల్డ్ అసిస్టెంట్-39, ఎగ్జామినర్-42, కాపీస్ట్-72, రికార్డు అసిస్టెంట్-34, ప్రాసెస్ సర్వర్-63.

### స్టెనోగ్రాఫర్

అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులవ్వాలి. ఇంగ్లిష్ టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్‌లో పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 34 ఏళ్లు ఉండాలి.

ఎంపిక విధానం: మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 50 మార్కులు, స్కిల్ టెస్టుకు 30 మార్కులు, ఓరల్ ఇంటర్వ్యూకు మరో 20 మార్కులు కేటాయిస్తారు. షార్ట్‌హ్యాండ్ పరీక్ష ఉంటుంది.

### జూనియర్ అసిస్టెంట్

అర్హత: బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. కంప్యూటర్ ఆపరేషన్స్‌కు సంబంధించిన పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 34ఏళ్లు ఉండాలి.

ఎంపిక విధానం: మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 80 మార్కులు, ఓరల్ ఇంటర్వ్యూకు మరో 20 మార్కులు కేటాయిస్తారు.

### టైపిస్ట్

అర్హత: బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. కంప్యూటర్ ఆపరేషన్స్‌కు సంబంధించిన పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 34ఏళ్లు ఉండాలి.

ఎంపిక విధానం: మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 50 మార్కులు, స్కిల్‌టెస్ట్/టైపింగ్ టెస్ట్‌కు 30 మార్కులు, ఓరల్ ఇంటర్వ్యూకు మరో 20 మార్కులు కేటాయిస్తారు.

### ఫీల్డ్ అసిస్టెంట్

అర్హత: బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.

వయసు: 18 నుంచి 34 ఏళ్లు ఉండాలి.

ఎంపిక విధానం: మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 80 మార్కులు, ఓరల్ ఇంటర్వ్యూకు మరో 20 మార్కులు కేటాయిస్తారు.

### ఎగ్జామినర్

అర్హత: ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవ్వాలి.

వయసు: 18 నుంచి 34 ఏళ్లు ఉండాలి.

ఎంపిక విధానం: మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 80 మార్కులు, ఓరల్ ఇంటర్వ్యూకు మరో 20 మార్కులు కేటాయిస్తారు.

### కాపీస్ట్

అర్హత: ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవ్వాలి.

వయసు: 18 నుంచి 34 ఏళ్లు ఉండాలి.

ఎంపిక విధానం: మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 50 మార్కులు, స్కిల్‌టెస్ట్/టైపింగ్ టెస్ట్‌కు 30 మార్కులు, ఓరల్ ఇంటర్వ్యూకు మరో 20 మార్కులు కేటాయిస్తారు.

### రికార్డు అసిస్టెంట్

అర్హత: ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవ్వాలి.

వయసు: 18 నుంచి 34 ఏళ్లు ఉండాలి.

ఎంపిక విధానం: మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 80 మార్కులు, ఓరల్ ఇంటర్వ్యూకు మరో 20 మార్కులు కేటాయిస్తారు.

### ప్రాసెస్ సర్వర్

అర్హత: పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి.

వయసు: 18 నుంచి 34 ఏళ్లు ఉండాలి.

ఎంపిక విధానం: మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షకు 80 మార్కులు, ఓరల్ ఇంటర్వ్యూకు మరో 20 మార్కులు కేటాయిస్తారు.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరితేది: 04.04.2022

వెబ్‌సైట్: https://tshc.gov.in/

# కాస్త సృజనాత్మకంగా... కాస్త నైపుణ్యంగా!

ఆ మాటలు చదువుతున్నప్పుడల్లా 'కవిత' కు అమ్మే గుర్తుకు వస్తుంది. ఆ లక్షణాలన్నీ 'అమ్మ'లో కన్పిస్తాయి. **ఇంతకి కవిత వాళ్ళ అమ్మలో ఏమి చూసింది?**



**- చేగూడి శ్యామలా కృపారావ్**

గడచిన నెలల్లో కురిసిన మంచు చాటున దాగి, ఆ మంచు చల్లదనాన్ని కడుపారా తాగి శక్తిని పుంజుకొని పచ్చటి ఆకులలో రంగు రంగుల పూలతో దారి కిరువైపులా మెల్లగా గాలికి ఊగుతూ, ఆ దారి వెంట వచ్చే వారందరికి పుష్పగుచ్ఛాలతో ఆహ్వానం పలుకుతున్నట్లు ఉన్నాయి ఆ మొక్కలు... కొన్ని పెద్ద పెద్ద వృక్షాలు కూడా ఒక్క ఆకు లేకుండానే కొమ్ముల నిండా గుత్తు గుత్తుల పూవులతో, రకరకాల రంగులతో ఎంతో ఆహ్లాదంగా, ఎంత నిరాశలో ఉన్నవారికైనా ఉత్తేజాన్ని కల్గించే విధంగా ఉంది ఆ వాతావరణం. ఒక్కో రకమైన పువ్వులు ఒక్కో రకమైన వాసనలిస్తూ, అందమైన సీతాకోక చిలుకలు తిరుగుతూ... ఉంటే చూడటానికి రెండు కళ్ళు చాలవేమో? పచ్చటి తివాచీలాంటి కాన్వాసుపై చిత్రించిన అద్భుతమైన చిత్రంలా ఉంది. దీని వెనుక చాలా నైపుణ్యం కల ప్రతిభావంతుడైన చిత్రకారున్ని గుర్తుచేస్తున్నట్లుంది.

కాలేజీ నుండి బస్సులో ఇంటికి వెళ్తున్న 'కవిత' ఈ అందమైన దృశ్యానికి ఈ విధంగా అనుభూతి చెందింది. అయితే నాలో కూడా కళను ఆస్వాదించే కళాత్మకమైన హృదయముందన్న మాట అని అనుకుంటూ తనతో పాటు ప్రయాణిస్తున్న తోటి విద్యార్థినీలను చూసింది. అందరూ చాలా బాగా బిజీగా ఫోన్‌లను చూసే పనిలో పడ్డారు.

అందమైన ఆనందాన్ని స్వీకరించే పరిస్థితిలో లేరు. అయితే వారందరూ ఏదో విధంగా వాళ్ళ సమయాన్ని వేస్ట్ చేస్తున్నారని ఎవరైనా అంటే పప్పులోకాలేసినట్లే. వారిలో కొందరు వారి లీజరు సమయాన్ని కొన్ని ప్రత్యేకమైన ఆన్‌లైన్ క్లాసులకు అటెండవుతారు. సబ్జెక్టు రిలేటెడ్ కోర్సులు చాలానే వున్నాయి. వాళ్ళలాగా వేరే క్లాసెస్‌కు అంటెడవుతానని, తన తల్లిదండ్రులతో కూడా చెప్పింది. వారు దాన్ని పెద్ద సీరియస్‌గా తీసుకోలేదు. చూద్దాంలే! అన్నాడు వాళ్ళ నాన్న. కనీసం ఆ మాట కూడా అనలేదు వాళ్ళ అమ్మ.

కొన్నిసార్లు అమ్మానాన్నల పై చాలా కోపం, చిరాకు వస్తూ ఉంది. అమ్మ పై అయితే మరీను. అడిగినవన్ని ఎప్పుడూ కొనివ్వదు. ఆచి తూచి ఆలోచించి మరీ కొంటుంది. బట్టలు, వస్తువులు కొనడం అనేది చాలా అరుదుగా జరిగే విషయం. తన క్లాస్‌మేట్స్ అయితే కోరిన బట్టలు వేసుకొంటారు. చేతినిండా డబ్బులు, కాస్ట్‌లీ ఫోన్స్... వాళ్ళు కొన్ని ప్రత్యేకమైన ఆన్‌లైన్ క్లాస్‌లకు అంటెండవడం వల్లనే చాలానే మంచి మార్కులు స్కోర్ చేసున్నారు. తనెంత కష్టపడి చదివినా వారితో చదువులోనే కాదు, మరి వేటిల్లోనూ పోటీ పడలేకపోతుంది. ఇవన్నీ ఆలోచిస్తూంటే ఎంతో ఉక్రోషం, కోపం తనకి. తన డ్రెస్సులు కాస్త స్టయిల్‌గా ఉండాలని తనకెంత ఆశ. నా ఆశలను అమ్మ ఎప్పుడూ సాగనివ్వదు. మనం వేసుకొనే బట్టలు ఇతరులు చూసి మెచ్చుకోవడానికి కాదు. మన వే ఆఫ్ డ్రెస్సింగ్ ఎదుటివారికి మనపై గౌరవప్రదమైన అభిప్రాయాన్ని కల్గించాలి అన్నది. ఎప్పుడూ తన దుస్తుల విషయం, అమ్మ వేసుకొనే దుస్తులు విషయంలో ఈ రకమైన శ్రద్ధ కనపరుస్తుంది. ఇలా ఆలోచించుకుంటూ ఇల్లు చేరింది. ఎంతో ఆకలిగా ఉంది తనకు.

అమ్మా! నాకు చాలా ఆకలిగా ఉంది. ఏమైన పెట్టు తినడానికి అని అరిచింది కవిత. ఫ్రెషప్ అయ్యి రాగానే ఒక బౌల్‌లో టమాట పచ్చడితో కలిపిన అన్నం చూసి కవిత ప్రాణం ఉస్సూరుమన్నా, ఆకలికి ఆగలేక గబగబా తినేసింది. ఒక్క మెతుకు మిగిల్చకుండా ఎంత బావుందబ్బా! నిజానికి పచ్చడే అయినా ఎంత కమ్మగా ఉంది. అమ్మ చేతిలో అమృతం ఉందేమో? అనుకొని చదువుకోవడానికి గదిలోకి వెళ్ళింది.

రాత్రి 10:30 దాటినా అమ్మ ఇంకా వంటింట్లో ఏదో చేస్తూ ఉంది. రేపటి టిఫిన్ కోసం ఇడ్లి పిండి రెడీ చేస్తుందనుకుంటా. అసలు అమ్మ ఎంత బాగలేక పోయినా ఇంట్లో ఏమి లేకపోయిన ఏదో వండి పెడుతుంది. కానీ బయట నుండి టిఫిన్స్ గాని, భోజనలు కాని తెప్పించదు. ఎవరైనా బంధువులు వచ్చినా లేక ఏదైనా స్పెషల్ చేయాలన్నా అన్నీ అమ్మే వండుతుంది.

తను నిద్రలేచేటప్పటికి అమ్మ ముందే లేచి బ్రష్ చేసుకొని తల దువ్వుకొని చక్కగా ఫ్రెష్‌గా ఉంటుంది. తను నిద్రపోయేటప్పటికి కూడా మేల్కొనే ఉంటుంది. తను నిద్రపోతుండగా చూడటం చాలా తక్కువనే. కవిత వాళ్ళ అమ్మ ఎప్పుడూ దేవుని పాటలు పాడుకుంటూ పనిచేస్తూ వుంటుంది లేదా గుర్తొచ్చిన వారందరి కోసం, ప్రార్థించమని చెప్పిన వారందరి కోసం మర్చిపోకుండా ప్రార్థిస్తూ ఉంటుంది.

దేవుడు మనకిచ్చిన ఈవులను వాడుకొని, ఎంతో... ప్రతిభ చూపించాలని, చేస్తున్న పనుల్లో సామర్థ్యం కలిగియుండాలని, లేనివాటి కోసం ఆశిస్తూ, అశ్రులు చాస్తూ సమయాన్ని వేస్ట్ చేయడం అమ్మకు గిట్టదు. ఉన్నవాటితోనే చక్కగా వండిపెడుతుంది. చక్కగా ఉంటుంది. తనకు చాలా నగలు, బట్టలు, లేకపోయినా ఎప్పుడూ కలవరపడదు. ఉన్నవాటితోనే హుందాగా, అందంగా, నెమ్మదిగా, నిమ్మళంగా ఉంటుంది. అందరిని ప్రేమతో పలకరించి బాగోగులు అడిగి తెలుసుకొంటుంది. అవసరాలలో ఉన్న వారికి తన చేయి చాచి సహాయం చేస్తుంది. మీనింగ్‌ఫుల్‌గా క్వాయిట్ టైం చేసుకోవడం తనకు అంతగా తెలియక పోయినా ఎప్పుడూ బైబిలు చదువుతూ, చదివిన విషయాలు నెమరు వేసుకొంటూ వుంటుంది. దేవుడు మాట్లాడిన విషయాలు కుటుంబ ప్రార్థనలో షేర్ చేసుకొంటుంది. ఎంతో మీనింగ్‌ఫుల్‌గా, ప్రాక్టికల్‌గా ఉంటుంది అమ్మ షేరింగ్.

సమయం, ధనము, సామర్థ్యం, దేవుడు మనకిచ్చిన తలాంతులనూ ఎంతో కృషి చేసి అభివృద్ధి చేయాలి. రెట్టింపు చేయడం కోసం ఎంతో కష్టపడాలి. ప్రతిభా వంతుల జీవన శైలి, వారు చెప్పే మాటల కన్నా గట్టిగా సమాజానికి సంఘానికి వినబడుతుంది. మనము చేస్తున్నది ఏ పనైనప్పటికీ, చదువు ఏదైనప్పటికీ ఇతరుల కంటే మరింత జాగ్రత్తగా నమ్మకంగా, బాధ్యతగా, సమర్థవంతగా కృషి చేయాలి. దేవునికి 'లెక్క' చెప్పాలనే దృక్పథము ఎప్పటికీ మనలో ఉండాలి. దేవుడు వారి వారి సామర్థ్యాన్ని బట్టి ఇచ్చే దేవుడు. ఆయన మనకేమి ఇచ్చాడో ఏమి చేయాలనుకుంటున్నాడో తెలుసుకోవాలంటే ఆయనతో నిరంతర సహవాసం కలిగియుండాలి. అప్పుడే ఆయన ఉద్దేశ్యాలు వెల్లడవుతాయి. ఆయన సహవాసం నైతిక దృఢత్వాన్ని, చేయగలమన్న ధైర్యాన్ని ఇస్తుంది. ఇతరులకు సాధ్యం కాని జ్ఞానవివేచనలు సమకూరుస్తుంది. అమ్మ ఇలా షేర్ చేసుకుంటూవుంటే ఎంత బాగా అన్పించింది. అందుకే అమ్మ ఇలా అన్ని విషయాల్లో చక్కగా రాణిస్తుందేమో అనిపించింది కవితకు

''మనుష్యులు మీ సత్క్రియలను చూసి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరుచునట్లు

వారి యెదుట మీ వెలుగు ప్రకాశించనియ్యుడి” (మత్తయి 5:11). లోక సంబంధులైతే వారికున్న నైపుణ్యాలను తమ స్వకార్యాలు, తమ క్షేమం పెంపొందించుకోవడం కోసం, అది అన్యాయ మార్గమైనా సరే, వాటిల్లో చాలా చురుకుగా కొనసాగుతారు. ప్రతిభావంతులైన విశ్వాసులైతే తమ జీవితం, కుటుంబం క్షేమం కోసమే గాక, సమాజాన్ని, సంఘాన్ని, దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించే సారథులుగా ఉంటూ తమ వనరులను, సామర్థ్యాలను ఆధ్యాత్మిక, శాశ్వత ఫలాలను పెంపొందించుకొనే విషయాల్లో చురుకుగా ఉంటారని కూడా ‘అమ్మే’ చెప్పింది.

‘ఆమె చీకటితోనే లేచి తన ఇంటి వారికి భోజనం సిద్ధపరుచును. ఆమె జ్ఞానము కలిగి తన నోరు తెరచును. కృపగల ఉపదేశం బోధించును.
ఆమె తన ఇంటివారి నడతలను బాగుగా కనిపెట్టును. ఆమె పనిచేయకుండ భోజనం చేయదు.’
ఈ మాటలు చదువుతున్నప్పుడల్లా ‘కవిత’ కు అమ్మే గుర్తుకు వస్తుంది.

ఆ లక్షణాలన్నీ ‘అమ్మ’లో కన్పిస్తాయి అనుకుంటూ వుంటుంది కవిత.

తను కూడా దేవుడు తనకిచ్చిన వాటితో తృప్తిపడి సృజనాత్మకంగా, నైపుణ్యంగా కొనసాగుతూ రాణించాలని, నమ్మకంగా ఉండాలని దృఢంగా అనుకొంది. ఈ క్రమంలో తనకి మరో వాక్యం గుర్తొచ్చింది

“తన పనిలో నిపుణతగలవానిని చూచితివా?
అల్పులైనవారి యెదుట కాదు వాడు రాజుల యెదుటనే నిలుచును” (సామెతలు 22:29).

తమ వనరులను, సామర్థ్యాలను కుటుంబ క్షేమాల కోసమే గాక పరిచర్య కొరకు వాడుతూ ఉన్న మన యుఇయస్ఐ మహిళలందరికీ అంతర్జాతీయ

“**మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**”.

---

చేగూడి శ్యామలా కృపారావ్, టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి. జోన్

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦

## Report of Central Telangana Regional Level Girls Meet - 2022

### Dazzling Daughters - Program for Girl students & Lady graduates.

On February 27, 2022, Dazzling Daughters program was conducted for girl students and lady graduates online using Zoom platform. This program was directed by Sis. Sukeerthi (JNTUH). Singing was led by Sis. Sandhya (OU) and Sis. Meghana (HCU). A total of 160 delegates attended. God gave us wonderful resource persons - Sis. Vijayalakshmi Diwakar and Sis. Beulah Prakash. They have covered our theme topics, “self-discipline in spiritual life, studies, lifestyle and personal holiness”. All participants were very much encouraged.Some of the delegates spent time in prayer.




Everyone who attended were encouraged, rededicated and strengthened in the Lord. Many senior graduates helped us to conduct this program. I am thankful to all of them. Finally, we Praise God for His help and guidance throughout this program.

**- Jayanthi YS**
Regional Incharge for Girls Ministry,
CT Region

# ప్రార్థనాంశాలు

## మార్చి 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి – రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, అకౌంటెంట్: సహో.వై. ప్రసన్న కుమార్, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి – సహో. జి. జోషి
స్టాఫ్:
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ –సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి–సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
స్టాఫ్ కో–ఆర్డినేటర్: వికారాబాద్ – సహో.బి.రామకృష్ణ

**సనత్‌నగర్:** జనవరి 26న జరిగిన టెస్టిమోని రిట్రీట్‌ను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు. రెగ్యులర్ బైబిల్ స్టడీస్, ఐటిఐ కాలేజ్‌లో కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఇంతవరకు అందరికి దేవుని కాపుదల, కోవిడ్ నుంచి కోలుకున్న వారిని బట్టి స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల, ఇబియస్, బిబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ కొరకు, ఇజియఫ్ కమిటీ మంచిగా పనిచేయునట్లు ప్రార్థించండి.

**నాచారం:** ఇంతవరకు అందరికి దేవుని భద్రతను బట్టి స్తుతించండి.

ఇజియఫ్ అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థినీల పరిచర్య, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**సన్‌సిటి జోన్:** కోవిడ్ నుంచి కోలుకున్న వారిని బట్టి, ప్రతిరోజు ఉదయం ప్రార్థనను క్రమంగా నిర్వహిస్తున్నందుకు స్తుతించండి.

బైబిల్ స్టడీస్ ఆరంభం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్స్ అఖిల్, శాంతరాజ్, శ్రీకాంత్, అనందిని వివాహాల కొరకు, కెనడాకు వెళ్ళడానికి సిద్ధపడుతున్న బ్రదర్ ప్రభాకర్ కుటుంబం కొరకు, బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతానికి గురైన బ్రదర్ సుబ్బారావు తండ్రి ఆరోగ్యం, బ్రదర్ సుబ్బారావు భవిష్యత్తు నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్:** థర్డ్ వేవ్‌లో ఇయు, ఇజియఫ్ సభ్యులందరికి దేవుడనుగ్రహించిన భద్రతను బట్టి స్తుతించండి.

విద్యార్థినీల పరిచర్య ఆరంభం, డిటి కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** బ్రదర్ కిషోర్ కుటుంబం, బ్రదర్ సత్యనారాయణ కుటుంబాలు కోవిడ్ నుండి పూర్తిగా కోలుకున్నందుకు స్తుతించండి.

సిస్టర్స్ పావని, ప్రియదర్శినిల పిహెచ్‌డి మరియు దీప పిహెచ్‌డి మరియు కోర్టు కేస్ కొరకు, విద్యార్థుల పరీక్షల కొరకు, ఇబియస్, బిబియస్‌ల కొరకు ప్రార్థించండి.

**ఐడిపిఎల్:** ఫ్యామిలీ రిట్రీట్ మంచిగా జరిగినందుకు, ప్రేయర్ సెల్స్, ఇజియఫ్, బైబిల్ స్టడీస్ మంచిగా జరుగుతున్నందుకు స్తుతించండి.

కోవిడ్‌తో బాధపడుతున్న బ్రదర్స్ అప్పారావు, రాజు ఫ్యామిలీస్, నైపర్ ఫాలోఅప్ కొరకు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఖమ్మం - సహో.సుధాకర్
వరంగల్ - సహో.టి.నాగరాజ్
స్టాఫ్
వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు

**కొత్తగూడెం:** డిటికి హాజరైన విద్యార్థులను బట్టి, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఇబియస్ రీస్టార్ట్, విద్యార్థుల ఫాలోఅప్, స్థానిక విద్యార్థుల కొరకు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ ప్రొటెక్షన్ నిమిత్తం ప్రార్థించండి.

**పాల్వంచ:** కోవిడ్ నుండి కోలుకున్న బ్రదర్ సైమన్ కుటుంబాన్ని బట్టి, కోవిడ్ టైంలో క్రమంగా స్టాఫ్ సపోర్ట్‌కు పంపించగలిగినందుకు స్తుతించండి.

కోవిడ్‌తో బాధపడుతున్న బ్రదర్ శ్రీనివాస్‌రావ్, సర్జరీ జరిగిన సిస్టర్ మెర్సీ పూర్తిగా కోలుకునేటట్లు ప్రార్థించండి.

**సత్తుపల్లి:** కోవిడ్ పరిస్థితుల్లో అందరికీ దేవుని కాపుదల, ఎస్‌సి, ఎస్‌టి హాస్టల్లో క్రిస్మస్ ప్రోగ్రాం నిర్వహించడానికి దేవుని కృపను బట్టి స్తుతించండి.

ఇజియఫ్, ఇబియస్ తిరిగి ఆరంభించుటనట్లు ప్రార్థించండి.

**గచ్చిబౌలి:** ప్రీ వేలంటైన్స్ డే ప్రోగ్రాం మంచిగా జరిగినందుకు స్తుతించండి.

విద్యార్థులు హాస్టల్‌కు తిరిగి వస్తున్నందున అందరి కాపుదల కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ - సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ - సహో.డి.రాము
స్టాఫ్
కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్

**అదిలాబాద్:** బ్రదర్ ఎలీషా కుటుంబం కోవిడ్ నుండి కోలుకున్నందుకు, బిబియస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న బ్రదర్ సుధాకర్ పని ఒత్తిడి కొరకు, కుటుంబానికి, పరిచర్యకు, దేవునికి తగిన సమయం కేటాయించు లాగున, బ్రదర్ ప్రశాంత్ కాళ్ళ నొప్పుల నుండి స్వస్థత, జరగబోయే తన వివాహం కొరకు, ఇజియఫ్ క్రమంగా జరుగులాగున, ఆదిలాబాద్ స్టాఫ్ బ్రదర్ రఘుపతి (నెహెమ్యా) వివాహం విషయంలో ప్రభువు నడిపింపు కొరకు ప్రార్థించండి.

**చెన్నూర్:** డిటి క్యాంప్‌కు హాజరైన శివశంకర్, కనకరాజు, సుమన్, రాకేష్, సంతోష్, కార్తిలను బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్, ఇజియఫ్ క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల ఆరోగ్యం, చదువు, ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**నర్సాపూర్:** ఇంతవరకు దేవుని నడిపింపు మరియు కాపుదలను బట్టి స్తుతించండి.

విద్యార్థుల చదువు, ఆత్మీయ ఎదుగుదల, బివిఆర్ఐటి విద్యార్థుల పరీక్షలు కొరకు ప్రార్థించండి.

**శంకరపల్లి:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, కోవిడ్ నుంచి కాపుదలను బట్టి స్తుతించండి.

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, విద్యార్థినీలు లేకపోవడంతో బైబిల్ స్టడీ ఆగిపోయినందున తిరిగి ఆరంభం కొరకు ప్రార్థించండి.

**కాటారం:** ఇంతవరకు దేవుని నడిపింపు మరియు కాపుదల, ప్రతి ఉదయం జరుగుతున్న ప్రార్థనలు, బిబియస్, ఇజియఫ్, యంపిసిలను బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, అందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**మధిర:** డిటికి హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్స్ పరిచర్యకు చేర్చబడునట్లు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి
స్టాఫ్
కోదాడ - సహో.సి.హెచ్. ప్రభాకర్
మహబూబ్‌నగర్ - సహో. రాజ్ కుమార్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: నల్గొండ - సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**హుజూర్‌నగర్:** అందరి కాపుదల, ఇజియఫ్, ఇబియస్,

బిబియస్, కంబైన్డ్ గ్యాదరింగ్స్, జరిగిన ఇయర్ ప్లాన్ ప్రోగ్రామ్స్, క్రమంగా జరుగుతున్న ఉదయకాల ప్రార్థనలను బట్టి స్తుతించండి.

రెగ్యులర్ ప్రేయర్ వాక్స్, యంపిసిలు, మిగిలిన కంబైన్డ్ గ్యాదరింగ్ మరియు ఇయర్ ప్లాన్ ప్రోగ్రామ్స్, బాయ్స్ మినిస్ట్రీ, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు మరియు వివాహాలు, బ్రదర్స్ సురేష్, గంగారావ్, నాగేశ్వరరావ్, లింగయ్య, నాగరాజుల జాబ్స్, కరోనా నుండి విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్‌కు కాపుదల, సాత్విక్‌కు హెచ్‌యస్‌బిసిలో జాబ్ నిమిత్తం ప్రార్థించండి.

**వనపర్తి:** సిస్టర్ నివేదితకు పాప, సిస్టర్ గ్లోరికి బాబును దేవుడనుగ్రహించినందుకు, అందరికి మంచి ఆరోగ్యాన్ని అనుగ్రహించినందుకు, జరిగిన డిటిని బట్టి స్తుతించండి.

పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు, డిటి ఫాలోఅప్ నిమిత్తం ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** పరిచర్యలో దేవుని నడిపింపును బట్టి, డిటికి హాజరైన 5 గురిని బట్టి స్తుతించండి.

బిబియస్, యంపిసిలు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల చదువు, ఆత్మీయ ఎదుగుదల, యాక్సిడెంట్‌లో తాతను పోగొట్టుకున్న మిల్కా కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** విద్యార్థుల ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

డిటి ఫాలోఅప్స్, విద్యార్థుల చదువు, పరిచర్యలో చొరవ, సిస్టర్ కళావతి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. బి. విజయ్ కుమార్
మెదక్ - సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్
సంగారెడ్డి - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి-సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి

**సంగారెడ్డి:** క్రమంగా ఇబియస్, బిబియస్, యంపిసిలు, ఉదయకాల ప్రార్థనలు జరుగుతునందుకు, బ్రదర్స్ నరేంద్ర, రాజు కుటుంబాలు కోవిడ్ నుండి పూర్తిగా కోలుకున్నందుకు, గర్భంతో ఉన్న సిస్టర్ విక్టోరియా సాల్మన్‌ను కొరకు, మిషనరీ విద్యార్థిగా వెళుతున్న దయాకర్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల చదువు, ఆత్మీయ ఎదుగుదల, ఇబియస్, బిబియస్‌లు క్రమంగా జరుగునట్లు, సిస్టర్ అవనీల వివాహం, స్టాఫ్ కుటుంబం ఆరోగ్యం, పరిచర్య, ప్రయాణాల కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** కోవిడ్ నుండి దేవుని కాపుదల, క్రిస్మస్ ఫాలోఅప్స్, రెగ్యులర్ ఇజియఫ్, బిబియస్‌లను బట్టి స్తుతించండి.

రెగ్యులర్ యంపిసిలు, గ్రాడ్యుయేట్స్ అందరి ఆత్మీయ ఎదుగుదల, దీపిక రక్షణ కొరకు, సిస్టర్ సునంద వివాహం నిశ్చయమగునట్లు, బ్రదర్ సునీల్ సోదరి వివాహంలో దేవుని సహాయం, హాస్టల్‌లో నూతన బిబియస్ ఆరంభం, బ్రదర్ సుధాకర్ మంచి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

"ప్రార్థన శక్తివంతమైన కార్యాలన్నిటికంటే అత్యంత శక్తివంతమైనది. ఎందుకంటే, అది దేవుని భూమిమీదకు తీసుకొని వస్తుంది, ఇష్టపూర్వకంగా మన కార్యాలను జరిగించేందుకు ఆయనను బలవంతపెడుతుంది."


– ఇ. యమ్. బౌండ్స్



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

ఏప్రిల్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు మార్చి **15**వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పుస్తక పరిచయం




| | |
|---|---|
| పుస్తకం పేరు | : వెళ్లి శిష్యులను చేయండి |
| రచయిత | : రోజర్ ఎస్. గ్రీన్వే |
| పేజీల సంఖ్య | : 206 |
| ప్రచురణ | : జియస్ బుక్స్, హైదరాబాద్ |
| వెల | : 90/- |



"వెళ్లి శిష్యులను చేయండి "అనే ఈ పుస్తకం మిషన్స్ గూర్చి పూర్తి గా తెలుసు కోవాలని ఆశక్తి కలిగిన వారికి ఎంతో ఉపయోగపడుతుంది. 'వెళ్లు' అనే పదం గ్రీకు భాషలో "తొందరగా చెయ్యి" అనే అర్థంతో రాయబడింది.

'మిషన్స్' దేవుని హృదయ స్పందన. మిషనరీ సేవకు బైబిల్‌లో ఉన్న ఆధారం మరియు మన జీవితంలో అది ఎలా పనిచేస్తుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చాలా మంది ఒక గురి, గమ్యం లేకుండా దేవుని పనిలో కొనసాగుతుంటారు. ఆత్మీయ అంధకారం కలిగిన వ్యక్తుల మధ్య పని చేయడానికి దేవుడు మనల్ని పిలుచుకున్నాడు కాబట్టి మనం దేవుని హృదయ స్పందన అయిన మిషన్స్ గూర్చి తెలుసుకొని దేవుని మహా ఆజ్ఞకు లోబడడం ఎంతో అవసరం. మిషన్స్ గూర్చి అవగాహన లేకుండా దేవుని పనిలో విజయం సాధించటం కష్టం.

దేవుని పని చేస్తున్న వారిని మరియు మిషనరీ సేవకై సిద్ధపడుతున్న వారిని ప్రోత్సహించి వారికి ఒక గురిని, దిశని ఈ పుస్తకం ఏర్పర్చగలదు. యేసుక్రీస్తు ప్రభువు వారి ప్రేషిత ఆజ్ఞని సరిగా అర్థం చేసుకోవడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుంది. ఈ పుస్తకంలో 20 అధ్యాయాలున్నాయి. ఈ పుస్తకం 9 ప్రాముఖ్యమైన అంశాలు గూర్చి తెలియజేస్తుంది.

1. క్రైస్తవ మిషనరీ సేవలో ఉన్న సవాళ్లు
2. దేవునితో కలిసి ఏలా పనిచేయాలి
3. మిషనరీ సేవలో ఉన్న మంచి ఉద్దేశాలు/ దురుద్దేశాలు
4. పాత నిబంధనలో, 4 సువార్తలలో, అపొస్తులుల కార్యాములు మరియు పత్రికలులో మిషనరీ సేవ ఎలా ఉంది
5. పౌలు మిషనరీ సేవలో ఉపయోగించిన పద్ధతులు
6. మిషనరీ సేవలో అద్భుతాలు యొక్క ప్రాముఖ్యత
7. మాటతో మాత్రమే కాక క్రియారూపకమైన మిషనరీ సేవ
8. మిషనరీ సేవలో క్రైస్తవుల మధ్య ఐక్యత లేకపోవడానికి కారణాలు, ఐక్యత యొక్క ప్రాముఖ్యత, మిషనరీ పని చేసే వారి జీవితము, నాయకులు జీవితం మరియు మిషనరీ సేవలో ఉపయోగించే ఆయుధాలు ఏంటి?
9. సంఘాలు కట్టడానికి మరియు అభివృద్ధి చేయడానికి ప్రాముఖ్యమైన 6 మెట్లు గూర్చి చెప్పారు. దక్షిణ అమెరికాలోని ఓ వ్యక్తి 25 సంఘాలను కట్టడానికి ఈ 6 మెట్లు కారణమయ్యాయి.

డా. రోజర్ ఎస్. గ్రీన్వే అమెరికాలోని కాల్విన్ థియోలాజికల్ సెమినరీలో పదేళ్ళపాటు వరల్డ్ మిషియాలజీ ప్రొఫెసర్‌గాను, డీన్‌గాను పని చేశారు. మూడు ఖండాలలో మిషనరీ పని చేసిన అనుభవం వీరికి ఉంది. వీరు అనేక మంది మిషనరీలకు తర్ఫీదు ఇచ్చారు.

**పి. నాగేశ్వరరావు,** స్టాఫ్ ఆన్ ప్రొబేషన్, ఖమ్మం



# దానియేలు బహు ప్రియుడు

**– అన్వేష్**

దానియేలు ఇశ్రాయేలీయుల రాజవంశములో పుట్టాడు. దానియేలు అనే పదానికి 'దేవుడే నా తీర్పరి' అని అర్థం. క్రీ.పూ. 605 లో ఐగుప్తును జయించుట ద్వారా మధ్య తూర్పు దేశములపాలన ఆధిక్యము బబులోనుకు లభించింది. అదే సంవత్సరములో బబులోను రాజైన నెబుకద్నెజరు యెరూషలేము మీద మొదటి సారి దండెత్తి జయించాడు. యెరూషలేములో జ్ఞానము, సౌందర్యము గల బాలురకు కల్దీయుల విద్యను భాషను నేర్పించడానికి, రాజ కార్యమునకు ఉపయోగించుకోవడానికి చెరపట్టి బబులోను తీసుకొచ్చారు. వీరిలో దానియేలు అతని స్నేహితులు కుడా ఉన్నారు. తరువాత దానియేలు జీవితాంతం అన్య మతము, పాపపు సంస్కృతి మధ్యలో జీవించాడు. అయితే అతను తన జీవితం ద్వారా తన ప్రజలకు మాదిరి, అన్య ప్రజలకు సర్వశక్తుడైన దేవుని కార్యాలు చూపించాడు. దర్యావేషు రాజు ఒక సందర్భంలో, దానియేలు దేవునికి అందరు భయపడి ఆయన సముఖమున వణకాలి అని చెప్పాడు (దాని 6:25–27). అతని చుట్టూ నిరంతరం శోధన, తోటివారి ఒత్తిడి ఉన్నప్పటికీ, ఇంత గొప్ప సాక్ష్యం కలిగి ఉ

న్నాడు. దేవుని చేత 'బహు ప్రియుడవు' అన్న బిరుదు పొందాడు (10:11,18).

**బలాలు**

1. పవిత్రత కాపాడుకున్నాడు: రాజు తినే ఆహారం, ద్రాక్షరసం అపవిత్రత కలిగిస్తాయి అని వాటిని వద్దు అనుకున్నాడు (1:8). వ్యక్తిగత పరిశుద్ధత కోసం ధైర్యముగా నిలబడ్డాడు. దేవుని పద్ధతి విషయమందేగాని మరి ఏ విషయమందును దానియేలులో లోపము కనుగొనలేము అని చెప్పుకొనే అంతగా జీవించాడు (6:5).
2. దేవుని మీద ఆధారపడ్డాడు: చిన్నప్పటినుంచి సకల విద్యాప్రవీణత, తెలివితేటలు, జ్ఞాన వివేకాలు ఉన్నా, అతను ఎప్పుడూ తనపై ఆధారపడలేదు, కష్టమైన పరిస్థితులలో దేవుణ్ణి ప్రార్థించాడు. కనికరం చూపమని కోరుకున్నాడు (1:9, 2:17–18, 6:10–11).
3. దేవుని మహిమపరిచాడు: బబులోను రాజ్యములో జ్ఞానులు ఎవ్వరు చెప్పలేని కల భావమును దానియేలు వివరించినా, మర్మములు బయలుపరిచేది దేవుడే అని, దేవుణ్ణి మహిమపరిచాడు (2:28,45).
4. తగ్గించుకొని జీవించాడు: తనకున్న ఆ వరాన్ని బట్టి అతిశయించలేదు, తన సొంత లాభం కోసం వినియోగించలేదు (2:30, 5:17).
5. శ్రేష్ఠమైన బుద్ధి కలిగినవాడు: రాజునకు నష్టం కలుగకుండా లెక్కలు చూడడానికి ఎవరు ఉన్నారు అన్నప్పుడు, నమ్మకస్థుడైన దానియేలు కనిపించాడు (6:1–4).
6. క్రమమైన ప్రార్థన జీవితం: 30 రోజులు రాజుకు తప్ప మరి ఏ మనిషికి ఏ దేవునికి ప్రార్థన చేయకూడదు అన్న శాసనము ఉన్నప్పటికీ, యథాప్రకారముగా రోజుకి మూడు సార్లు తన దేవునికి ప్రార్థన చేసాడు (6:10).
7. స్వపరీక్ష చేసుకొనేవాడు: తన జీవితం దేవుని దృష్టిలో సరియైనదేనాని పరిశీలన చేసుకొని జీవించాడు (6:22).
8. వాక్యాని ధ్యానించేవాడు: గ్రంథమును చదువువాడు అందులో సంగతులను గ్రహించువాడు (9:2).

**బలహీనతలు**

ఏమి వ్రాయబడలేదు. పొరపాట్లు జరిగినా, అది ఆయన దాచిపెట్టలేదు, ఆ సంగతులు దేవుని యెదుట ఒప్పుకున్నాడు (9:20).

**దేవుడు అతని జీవితంలో చేసిన కార్యాలు**

1. జ్ఞానవివేకాల్లో అందరికంటే పదిరెట్లు శ్రేష్ఠత అనుగ్రహించాడు (1:20).
2. ఉన్నతమైన స్థానానికి హెచ్చించాడు (2:48, 6:2, 6:28).
3. మనుష్య కుమారుని/ అభిషిక్తుని సంగతులు, అంత్యదినాల సంభవాలు తెలియచేసాడు (7:13, 9:25, 10:14).

**నేర్చుకోవాల్సిన పాఠాలు**

1. మన జీవితం గురించి మాట్లాడితే అందులో ఎక్కువ శాతం మన దేవుని గురించిన సంగతులే ఉండాలి. అలాంటి జీవితాన్ని జీవించాలి.
2. వ్యక్తిగత పరిశుద్ధత, క్రమమైన ప్రార్థన, తగ్గింపు స్వభావం, శ్రేష్ఠమైన బుద్ధి, కలిగి దేవునికి మహిమ తీసుకురావాలి.



**అన్వేష్, గ్రాడ్యుయేట్, సైదాబాద్ జోన్**




# సంక్షోభంలో ముందుకెలా?

**– రక్షణ్ శీలం**

ప్రకాష్ వరండాలో కూర్చొని తీరికగా పేపర్ చూస్తున్నాడు. ఇంటి ముందు ఆటో వచ్చి ఆగింది. ఎవరా అని కూతుహులతతో చూశాడు. అంతే! ఒక పక్క ఆనందం ఇంకో పక్క ఆశ్చర్యం. వెంటనే లేచి ఎదురు వెళ్ళాడు. ప్రైజ్ ది లార్డ్! అన్న ఎంతో గౌరవంగా పలకరించాడు సుదర్శన్ గారిని. 'ప్రైస్ ది లార్డ్! అందరూ ఎలా ఉన్నారని' ప్రకాష్‌ని అడిగారు సుదర్శన్ గారు. దేవుని దయవలన మేమంతా బాగున్నాం అన్నగారు. ఫోన్ కూడా లేకుండా సడన్ సర్ప్రైస్ ఇచ్చారు. మిమ్ములను చూడడం చాలా సంతోషంగా ఉంది అన్నాడు ప్రకాష్. సుదర్శన్ గారు అంటే ప్రకాష్‌కి ఎంతో అభిమానం, గౌరవం. ఎందుకంటే, తనను ప్రభువులోకి నడిపించి ఆత్మీయ తండ్రిగా అన్ని విషయాల్లో తనకు సలహాలు ఇస్తూ ఉంటాడు. "ఇయు, ఇజియఫ్ పరిచర్య ఎలా ఉంది" అని ఊహించని ప్రశ్న అడిగారు సుదర్శన్ గారు. తడుముకోకుండా ఇంకా ఎక్కడ పరిచర్య అన్న మీకు తెలియంది కాదు రెండు సంవత్సరముల నుండి కోవిడ్ కదా రిస్క్ తీసుకోవటం ఎందుకని ఇంట్లోనే ప్రార్థన చేసుకుంటున్నాం. ఇలాంటి సంక్షోభంలో ముందుకు వెళ్ళలేం కదా! దేవుడు అనుమతించినప్పుడే పరిచర్య చేయాలని ఎదురు చూస్తున్నాను. "విచిత్రమైన మరియు క్లిష్టమైన పరిస్థితుల్లో బాగా నడిపించడం ఎలా అన్నా?" అని అడిగాడు ప్రకాష్. అయ్యో! మీరు చాలా పొరబడుతున్నారు. దేవుని వాక్య జ్ఞానం కలిగి, ఎన్నో తలాంతులు ఇయ్యబడి నాయకత్వంలో ఉన్న మీరు పరిచర్య విషయంలో ఇలా ఆలోచించడం చాలా విచారకరం. ఇలాంటి ఆలోచనలను నిర్ణయాలను దేవుడు హర్షించడు. అన్ని వేళలా దేవుని దర్శనం కలిగి పరిచర్య కొరకు మనం నిరంతరం పాటుపడాలనేదే దేవుని కోరిక. క్రైస్తవ నాయకుడు విద్యార్థి

లోకం, సమాజం సంక్షోభంలో, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మనసు, చేతులు ముడుచుకుని ఉండక దేవుని సహాయంతో ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఉంది.

మనమందరం జీవితంలోని పనితో పాటు అడ్డంకులను ఎదుర్కొంటాం. ఈ ఎదురుదెబ్బలు మనలను నిర్వచించనివ్వడం చాలా సులభం. కానీ వాటి నుండి నేర్చుకోవడం కూడా చాలా ముఖ్యం అడ్డంకులను ఎదుర్కొన్నప్పుడు ఇలా ప్రశ్నించుకోవాలి.

ఈ అడ్డంకులకు ప్రతిస్పందన ఏమిటి?

అడ్డంకులు నన్ను ఎలా తీర్చిదిద్దుతున్నాయి?

నా అడ్డంకులను ఎదుర్కోవడం, అధిగమించడం వల్ల కలిగే ఫలితాలు ఏమిటి?

ఇలాంటి సమయంలో మనం

### 1. దేవుని దర్శనానికి ఆయన పిలుపుకి లోబడాలి

ఈ సంక్షోభ సమయంలో మీరు తీసుకునే నిర్ణయాలు అందరినీ సంతోష పరచకపోవచ్చు. సంక్షోభ సమయంలో పేతురు యోహానులు బోధించుట పరిచర్య చేయక మానలేదు. పరిస్థితులను దేవుని శక్తితో ధైర్యంగా ఎదుర్కొన్నారు మానవ ఆలోచనలకు చోటివ్వక దేవుని మాటకు లోబడ్డారు (అపొ.కార్య 4:19). ఆయన కరుణామయుడైన తండ్రి. అన్ని విధాల ఆదరణ. అనుగ్రహించే దేవుడు మమ్ములను మా కష్టాలన్నిటిలోనూ ఆదరిస్తున్నాడు. దేవుడు మాకు చూపిన ఈ ఆదరణ మేమూ చూపి ఎలాంటి కష్టంలో ఉన్నవారినైనా ఆదరించగలిగేలా ఆయన మమ్మల్ని ఆదరిస్తున్నాడు. (కొరింథీ 1:3-4). దేవుని కనికరముకు ఆదరణకు ప్రతిస్పందనగా సేవ చేయుట దేవుని ఘనపరచుట. దేవుడు ప్రపంచాన్ని మరియు మనలో ప్రతి ఒక్కరినీ నూతన మార్గాల్లో విమోచించడాన్ని (రూపాంతరాన్ని) కొనసాగిస్తున్నాడనే విశ్వాసంతో అన్ని విషయాలలో దేవునికి సమర్పించుకోవాలి. సంక్షోభ సమయాల్లో యేసు జీవితం, మరణం మరియు పునరుత్థానం వంటి వాటిని ధ్యానిస్తూ ఉన్నప్పుడు. విమోచించే దేవునికి లోబడి సేవ చేయడం ఎంతో ఫలభరితంగా ఉంటుంది.

### 2. బోధించే విలువలను పాటించాలి

ఈ సమయంలో, భయాన్ని దూరం చేసే పరిపూర్ణ ప్రేమను చూపించాలి మరియు వాక్యవిలువలను బోధించాలి. జీవితానికి దేవుడే రచయిత అనే నమ్మకంతో కొత్త సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను కలిగిఉండాలి మంచి సమరయుని గురించిన కథలో యేసు తన కాలంలోని నాయకులకు పొరుగువారిని ప్రేమించుటకు పిలుపునిచ్చాడు (లూకా 10:25-37). నమ్మకమైన, త్యాగపూరిత క్రైస్తవ నాయకుల ద్వారా దేవుడు తన పరిచర్యను కట్టాలనుకుంటున్నాడు.

### 3. ప్రోత్సాహాన్ని మరియు వినే చెవిని అందించాలి

మనలో చాలా మంది కరోనా వైరస్ యొక్క ప్రభావాలను అనుభవిస్తున్నారు కొంత మంది సొంత వారిని పోగొట్టుకున్నారు మరికొంత మంది ఉపాధిని పోగొట్టుకున్నారు. మన వ్యక్తిగత భారాలు ఏమైనప్పటికీ, మనమందరం ఇతరుల విషయాలు విని దేవునిలో ప్రోత్సాహిస్తూ వాక్యము ద్వారా ధైర్యపరచాలి.

### 4. పని కొనసాగించాలి.

ఇలాంటి సంక్షోభంలో కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నందున, చాలాసార్లు నిరుత్సాహానికి గురయ్యే అవకాశం ఉంది కానీ అపొస్తలుడైన పౌలు సువార్తను ప్రకటించినందున బహుగా హింసించబడినాడు, అయినప్పటికీ తనకివ్వబడిన దర్శనంలో కొనసాగుటలో ఎన్నడును వెనుతిరగలేదు. కావున మేము అధైర్యపడము; మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్యపురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు (2 కొరింథీ 4:16). కష్టంగా ఉన్నప్పటికిని దేవుని పనిలో కొనసాగాలి సహవాసముకు దూరంగా ఉన్న గ్రాడ్యుయేట్లను, విద్యార్థులను దేవుని కోసం కట్టే పనిలో నీ పాత్రను నిరంతరం కొనసాగిస్తూ ఉండాలి. మీరు ఆధ్యాత్మికంగాను, మానసికంగా దేవునిలో నిలిచియుండటం చాలా అవసరం. ఇది ఆత్మీయ క్రమశిక్షణ, ప్రార్థన, వాక్య ధ్యానం ద్వారా సాధ్యమే.

### 5. సంక్షోభ సమయాల్లో, లోకానికి "ప్రేమతో నిజం మాట్లాడే" నాయకులు అవసరం

దేవుని జ్ఞానము ద్వారా వాక్య సత్యాలను నమ్మకముగా మాట్లాడే వారముగా ఉండాలి. తప్పుడు బోధలు మరియు సిద్ధాంతాలు ప్రబలుతున్న వాతావరణంలో నిజమైన క్రైస్తవ విద్యను అత్యుత్తమ సమాచారాన్ని పంచుకోవడానికి కట్టుబడి ఉండాలి. మనం దేవుని మరియు పొరుగువారిని ప్రేమించడానికి పిలువబడ్డాం. ఇది ఎల్లప్పుడూ జ్ఞానాన్ని కోరుతుంది. సంక్షోభ సమయంలో, మన ప్రేమకు మార్గనిర్దేశం చేసే జ్ఞానంతో ముందుకు వెళదాం.

శ్రద్ధతో విన్న ప్రకాష్ తన నిర్లక్ష్యానికి సిగ్గుపడి అన్నగారు అశ్రద్ధతో మూసుకుపోయిన మా కళ్ళు తెరిపించారు. సంక్షోభ సమయంలో ఎలా ముందుకు వెళ్లాలో తెలియజేశారు. మీరు చెప్పినట్టుగా చేయటానికి కృషి చేస్తాను. మరలా గ్రాడ్యుయేట్లను, విద్యార్థులను కలుస్తాను. ఆగిపోయిన ప్రతీ పరిచర్యను పునరుద్ధరించి ప్రభువును సంతోషపరుస్తాం. చాలా థాంక్స్ అన్న అని సుదర్శన్ గారిని సాగనంపారు.

రక్షణ్ శీలం, గ్రాడ్యుయేట్, కొత్తగూడెం



# యుద్ధం ప్రభువుదే – కాశ్మీర్ సంఘర్షణల నడుమ ఆరోగ్య సంరక్షణ

# డా.కె. శారా నాగేశ్వరి

– రూత్ వినయ్,

నా సాక్ష్యంతో ప్రారంభిస్తాను. నేను ఒక నిష్ఠ గల హైందవ కుటుంబంలో జన్మించాను. మా అమ్మ మనసులో ఎప్పుడూ ఒక ప్రశ్న ఉండేది: “ఇంతమంది దేవుళ్లు ఎందుకున్నారు? నన్ను స్వర్గానికి ఎవరు తీసుకెళ్తారు?” చివరగా ఆమె అన్వేషణ ఆంధ్ర ప్రదేశ్‌లోని రాజమండ్రిలోని మిషన్ ఆసుపత్రిలో ముగిసింది. డాక్టర్ సుశీలతో సమావేశమైన తర్వాత, మా అమ్మ అపెండిసైటిస్ ఆపరేషన్ చేయించుకుంది. అప్పుడు నా వయసు 6 సంవత్సరాలు. డాక్టర్ సుశీల జీవితాన్ని చూసిన తర్వాత, మా అమ్మ తన మొదటి బిడ్డ మిషనరీ డాక్టర్ (అది నేనే) కావాలని తన హృదయంలో కోరుకుంది. ఆమె ప్రార్థించలేదు కానీ, మన మంచి ప్రభువు ఆ కోరికను నెరవేర్చాడు. నేను ఆయనను అంగీకరించాను. తర్వాత నా వ్యక్తిగత సంరక్షకురాలిగా డా. లతా పాల్ (Oddanchatram, Tamilnadu) 1978లో నన్ను రక్షణలోనికి నడిపించారు. నా పడిపోయిన స్వభావం మరియు చెడు ఆలోచనల కోసం లోతుగా పశ్చాత్తాపపడేందుకు మరియు దొంగిలించబడిన వస్తువులను తిరిగి ఇచ్చేందుకు దేవుడు నాకు సహాయం చేశాడు.

ఇప్పుడు నా విషయానికి వస్తే, జమ్మూ–కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో ఉన్న 110 ఏళ్ల నాటి జాన్ బిషప్

మెమోరియల్ హాస్పిటల్‌లో వైద్యురాలిగా కొనసాగుతున్నాను. 1989లో మిలిటెన్సీ తిరుగుబాటు సమయంలో ఆసుపత్రి సేవలకు తీవ్రమైన ఆటంకం కలిగింది. ఎంతగా అంటే, దాదాపు ఏడేళ్ల పాటు ఆసుపత్రి మూతపడింది. చాలా ప్రార్థనల తర్వాత, లేమెన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ అధ్యక్షులు, జాషువా డేనియల్ గారు, డాక్టర్ జోసెఫ్ డేనియల్ ను పంపారు. ఆయన ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ హాస్పిటల్ నుండి వచ్చిన ఆర్థోపెడిక్ సర్జన్. అతను 3 నెలలు ఉన్నాడు, తరువాత నేను 1997లో బాధ్యతలు స్వీకరించాను. ఇక్కడికి రాకముందు, నేను ఒక సీనియర్ గైనకాలజిస్ట్‌గా



17 సంవత్సరాలు ప్రసూతి ఆసుపత్రి నర్సాపూర్, ఆంధ్రప్రదేశ్ నందు పనిచేశాను.

నేను 1996 జనవరిలో ఆసుపత్రిని సర్వే చేయడానికి మొదటిసారిగా ఒక నెల కాశ్మీర్‌కు వచ్చాను. ఆ సమయంలో, ఆసుపత్రి సిబ్బంది (కొంతమంది పాత ముస్లిం సిబ్బంది) జీతాలు లేకపోవడంతో చాలా బాధపడ్డారు. ఆసుపత్రి మూసివేయబడింది. అయినప్పటికీ, వారు క్యాంపస్‌లో కాపలాగా మరియు సామగ్రిని తీసుకెళ్లకుండా నిరోధించడానికి ప్రయత్నించారు. నేను 75 ట్యూబెక్టమీలు మరియు 3 సిజేరియన్లు చేసి వారికి జీతాలు చెల్లించాను. ఒకరోజు నేను ఆసుపత్రిలో ఒంటరిగా ఉన్న సమయంలో, హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన కొంతమంది తీవ్రవాదులు అకస్మాత్తుగా మా ఆసుపత్రిలోకి ప్రవేశించి మా ల్యాండ్ రోవర్ కారును ఎత్తుకెళ్లారు. తరువాత, వారు దానిని 17 కి.మీ. దూరంలోవిడిచి వెళ్ళారు. ఇది నా మొదటి పర్యటన కావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చే ధైర్యం చేయలేదు. కొన్నాళ్ల తర్వాత ఆ కారు పైభాగంలో మాకు ఒక బుల్లెట్ దొరికింది.

ఆసుపత్రి పనుల పునరుద్ధరణకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. నేను శాశ్వతంగా ఉండాలనే ఉద్దేశ్యంతో రెండవసారి తిరిగి వచ్చాను. నేను వచ్చిన నలభై రోజుల తర్వాత, 4గురు ఇక్వాన్లు (లొంగిపోయిన మిలిటెంట్లు) మాపై దాడి చేసి, పోలీసులకు సమాచారం ఇవ్వవద్దని బెదిరించి తుపాకీతో నగదు మరియు విలువైన వస్తువులను తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత మాకు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం ఇరాక్-అమెరికా యుద్ధ సమయంలో పోలీసులు మరియు తర్వాత సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ భద్రత కల్పించింది. వారు వేరే చోటికి పంపబడినందున ప్రస్తుతం ఇద్దరు జమ్మూ కాశ్మీర్ పోలీసులు మాత్రమే ఉన్నారు. ఒకసారి, నాకు తినడానికి మెత్తగా చూర్ణం చేసిన గాజు ముక్కలను కలిపిన ద్రవాహారాన్ని ఇచ్చారు, కానీ అద్భుతంగా నేను క్షేమంగా ఉన్నాను. క్రమంగా, వారు మమ్మల్ని అర్థం చేసుకోవడం ప్రారంభించారు.

మా పని నెమ్మదిగా మరియు క్రమంగా పెరగడం ప్రారంభమైంది. ఈ ఆసుపత్రిపై ప్రజలకు చాలా నమ్మకం మొదలైంది. దేవుడు నాకు 64 మందితో ఖచ్చితమైన పిలుపు మరియు త్యాగం ఉన్న మంచి క్రైస్తవ సిబ్బందిని ఇచ్చాడు. వారిలో కొందరు తమ ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా చేసి మాతో చేరారు.

మిలిటెంట్ల దాడుల కారణంగా 15 ఏళ్లుగా మూతపడిన నర్సింగ్ స్కూల్‌ని మళ్లీ తెరవడానికి దేవుడు మాకు సహాయం చేశాడు. ఇప్పుడు, ఇందులో 54 మంది ముస్లిం విద్యార్థులు (సహాయక నర్సులు మరియు గ్రాడ్యుయేట్ నర్సులు) క్యాంపస్ లోపల నివసిస్తున్నారు. ఇటీవల, జిల్లా కమీషనర్ మా ఆసుపత్రిని సందర్శించి, మా పనిని మెచ్చుకున్నారు. అతను మమ్మల్ని బి.ఎస్సి.నర్సింగ్ ప్రోగ్రాం ప్రారంభించమని అభ్యర్థించాడు.

ఆసుపత్రి పని యొక్క ఆశయం క్రింద, రోజువారీ వార్డు రౌండ్లకు ముందుగా సువార్తను స్వేచ్ఛగా పంచుకోవడానికి ప్రభువు మాకు సహాయం చేస్తున్నాడు. మేము చాలా ధైర్యంగా సాక్ష్యమిస్తున్నాము, అవసరమైన వారికి కరపత్రాలను (ఉర్దూలో) అందజేస్తాము మరియు వారి కోసం ప్రార్థిస్తున్నాము. వాస్తవానికి, వారు యేసును తమ ప్రవక్తలలో ఒకరిగా గుర్తించి, ఆయన కుమారత్వాన్ని మరియు దైవత్వాన్ని గట్టిగా తిరస్కరించినందున వారు మా ప్రార్థనలను అభ్యర్థిస్తారు. "క్రీస్తు మన పాపాల కోసం చనిపోయాడు" అనే క్రైస్తవ విశ్వాసం యొక్క పునాది ప్రతి ముస్లిం వారి ప్రాథమిక దశ నుండి వేరుగా నేర్చుకుంటారు. లోతుగా ఆలోచించే వ్యక్తులను మనం చాలా అరుదుగా చూస్తాము. కొందరు ఆలోచించే సాహసం చేసినా, సమాజం పట్ల ఉన్న భయం వారిని అడ్డుకుంటుంది. చీకటి శక్తులకు వ్యతిరేకంగా ఈ హృదయ విదారక రోజువారీ పోరాటం కొనసాగుతుంది. ఇంట్లో మంచి క్రమశిక్షణ మరియు శిక్షణతో నేర్చుకునే పరిపూర్ణమైన అభిరుచితో మరియు ముఖ్యంగా దేవుని పిలుపుకు 100% నిశ్చయతతో అటువంటి రంగంలోకి ప్రవేశించాలి.

ఇక్కడ పరిస్థితులు చాలా అనూహ్యమైనవి. ఏదైనా స్థానికులకు సంబంధించిన రాజకీయ తిరుగుబాటు మనపై చెడు ప్రభావం చూపుతుంది. కొన్నిసార్లు, మత పెద్దలు మమ్మల్ని సందర్శించవద్దని మసీదులలో ప్రకటిస్తూ ప్రజలను హెచ్చరిస్తారు. విద్య, ఉచిత వైద్య సహాయం మరియు క్రిస్మస్ కోసం పిల్లలకు సువార్త ప్రకటించడానికి మా ప్రయత్నాలన్నీ కొన్ని వారాలు మాత్రమే ఉంటాయి.

2008లో అనంత్‌నాగ్ భూబదలాయింపు వివాదం సందర్భంగా రెండు నెలల పాటు మేము తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొన్నాం. ఒకానొక సందర్భంలో మా మహిళా సిబ్బంది హాస్పటల్ విడిచి అర్ధరాత్రి బయలుదేరాలని అనుకొని మా వాహనాలు సిద్ధం చేశాం, కానీ ఆ స్థలం నుండి ఒక్క అంగుళం కూడా కదలకుండా దేవుడు మాకు మార్గనిర్దేశం చేశాడు మరియు ఆయన మాత్రమే మాకు అక్కడే ఉండే శక్తిని ఇచ్చాడు. 2010 సంవత్సరంలో, మేము ఐదు నెలల పాటు హింసాత్మక కార్యకలాపాలను మరియు నిరంతర సమ్మెలను చూశాము. ప్రతి వారం, హురియత్ నాయకులు ప్రతిఘటన క్యాలెండర్‌ను రూపొందించారు, దానిని ఖచ్చితంగా అనుసరించారు. నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులో లేవు. అల్లర్ల వల్ల అనేక ప్రైవేట్ ఆస్తులు దెబ్బతిన్నాయి మరియు 15వ తేదీని బ్లాక్ డేగా ప్రకటించారు. ప్రభువు మాతో నిలబడ్డాడు, ఎవరూ మా గుమ్మం దగ్గరికి రాలేదు. భారత సైన్యం కర్ఫ్యూలకు పిలుపునిచ్చింది, కానీ ఆందోళనకారులు పట్టించుకోలేదు. ఒకసారి మా గేట్లు తెరిచి ఉంచమని మాకు చెప్పబడింది, తద్వారా వారు మా కాంపౌండ్‌లో దాగిఉండవచ్చు. ప్రభువు మమ్ములను రక్షించాడు మరియు దానిని తిరస్కరించే ధైర్యం మాకు ఇచ్చాడు. ప్రార్థన ఒక్కటే మమ్మల్ని నిలబెట్టింది. కొన్ని సార్లు, హింస పెరగడంతో, మేము లైట్లు లేకుండా జీవించాల్సి వచ్చింది. అల్లరి మూకలు ఇంటి లోపలకు రాకుండా వర్షం పెద్దగా వచ్చేది. ఒకసారి ప్రార్థించినప్పుడు , దేవుడు భారీ వర్షం కురిపించాడు మరియు అల్లరిమూకలను చెదరగొట్టాడు.

13 సెప్టెంబర్ 2010న, ఫ్లోరిడాలో ఖురాన్‌లను కాల్చివేస్తామని బెదిరింపు తర్వాత, మేము గత 14 సంవత్సరాలలో అత్యంత దారుణమైన హింసను చూశాము. ఆ రోజు, అనేక క్రిస్టియన్ పాఠశాలలు మరియు చర్చిలు దగ్ధమయ్యాయి. అదే రాత్రి, ఇద్దరు హింసాత్మక సమూహాలు డీజిల్ డబ్బాలతో మా సంస్థను తగలబెట్టడానికి చేరుకున్నారు. మహిళలు మరియు పిల్లలందరూ ప్రార్థన చేయడానికి నా హాలులో గుమిగూడారు, సోదరులు కాంపౌండ్‌కు కాపలాగా ఉన్నారు. సుమారు రాత్రి 10:30 గంటలకు, ఆ గుంపులోనే ఒక అసమ్మతిని కలిగి ఉంది మరియు చెల్లాచెదురుగా ఉంది. ఆ తర్వాత మాపై రాళ్లతో కొట్టాలనుకున్న రెండవ గుంపు వచ్చింది, కానీ రోడ్డుకు అడ్డంగా ఉన్న దుకాణదారుడు వారిపై అరుస్తూ ఒక్క రాయి కూడా వేయవద్దని హెచ్చరించాడు. ఒక వ్యక్తి స్వరంతో జనం చెదరగొట్టబడ్డారు. ఒక కిటికీకి తప్ప, ఆ రాత్రి ఒక్క ప్రాణానికి కూడా హాని జరగలేదు. ప్రభువు తన కృపకు అనుగుణంగా మమ్ములను ఉంచిన అనేక సంఘటనలలో ఇది ఒకటి మాత్రమే.

ఈ ప్రాంతంలో మాకు చాలా మంది శ్రేయోభిలాషులు ఉన్నారు. కాశ్మీరీ ముస్లింలు మాకు అవసరమైన సమయంలో నిత్యావసరాలు మరియు ఆహారాన్ని తెచ్చారు. మా నర్సింగ్ విద్యార్థులు కొందరు మమ్మల్ని పిలిచి, తాత్కాలికంగా ఖాళీ చేసి మా స్వస్థలాలకు మీరు కూడా రావాలని కన్నీళ్లతో అభ్యర్థించారు. ఇలా వీటన్నింటి మధ్య దేవుడు మాతో ఉన్నాడు.



మా విశ్వాసం కారణంగా మా పనిని ఆపడానికి అనేక దుర్మార్గపు సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. వీటన్నింటి నడుమ, మా విశ్వాసం తక్కువగా ఉన్నప్పటికీ దేవుడు తన పనిని చేస్తున్నాడు. గతంలో కొందరు మిలిటెంట్లు నా వద్దకు వచ్చి తమ భార్యలకు అబార్షన్లు చేయించాలని కోరగా.. అందుకు నేను నిరాకరించి.. కడుపులోని పిండాన్ని చంపడం పాపమని చెప్పాను. వారు కోపోద్రిక్తులై వెళ్ళిపోయారు, కానీ తరువాత, నేను వారి పసికందును తీసుకు వెళుతున్న ఒక జంటను మార్కెట్ స్థలంలో చూశాను, మరియు వారు కూడా చిరునవ్వుతో నాకు శుభాకాంక్షలు తెలిపారు.

మా వ్యక్తులు లేదా వాహనాలు నిర్దిష్ట ప్రదేశం నుండి బయలుదేరిన కొద్ది నిమిషాల్లోనే భారీ బాంబు పేలడం చాలా తరచుగా జరుగుతుంది. ఈ వ్యక్తుల మధ్య పని ఈవిధంగా ఉంటుంది – pricks you, scratches you, nearly bleeds you to death, but the fruit is very sweet (prickly pear -- by Eric G Fisk). “ఏలయనగా మనం పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాథులతోను, ఆకాశ మండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడు చున్నాము” (ఎఫెసీ 6:12). మనం కష్టాలను మరియు హింసను ఎంత ఎక్కువగా ఎదుర్కొంటామో, అంత ఎక్కువగా విశ్వాసం మరియు ప్రార్థనలో పెరుగుతాము. దయచేసి ప్రార్థించండి దేవుని చిత్తం చేయకుండా మనల్ని ఏదీ అడ్డుకోకూడదు.

(ఈ వ్యాసం క్రిస్టియన్ మెడికల్ జర్నల్ నందు ఇంగ్లీషులో ప్రచురించబడిన వ్యాసానికి తెలుగు అనువాదం)

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## ఫిబ్రవరి ‘22 పజిల్ - 1 థెస్సలొనీకయులకు (1- 5 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1. ఆకాశమండలమునకు
4. కవచము
5. పరలోకమునుండి
6. ఆర్భాటముతో
8. ప్రార్థన
10. విగ్రహములను
12. ప్రభునందు స్థిరంగా
14. నిద్రించువారి
16. హృదయములను
17. అకయలోను
18. మేలైనదానిని చేపట్టుడి


**నిలువు**

1. ఆనందముతో
2. జారత్వమునకు
3. విశ్వాసమును
4. కపటమైనదికాదు
7. విశ్వాసను
9. అనుసరించి నడుచుకొనుడి
11. రక్షణ నిరీక్షణయును
13. ప్రవక్తలను
15. యూదయలో

**విజేత**

వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి

# మార్చి '22 పజిల్
## 2 థెస్సలొనీకయులకు (1- 3 అధ్యాయాలు)



**అడ్డం**

1. ప్రభువైన యేసు తన ప్రభావమును కనపరుచు దూతలతో కూడ పరలోకం నుండి ప్రత్యక్షమై మొదట ఎవరికి ప్రతిదండన చేయును?

6. పౌలు థెస్సలొనీకయ సంఘస్థులను నిలకడగా ఉండమని, వారికి మూడు విధాలుగా విధులను చేపట్టుడి అన్నాడు. అందులో మొదటిది

8. పౌలు చెప్పిన మాటకు లోబడని వారికి సిగ్గు కలగాలంటే ఏమి చేయమని చెప్పారు? (కుడి నుండి)

11. మొదట ఏమి సంభవించిన తర్వాత నాశన పాత్రుడగు వాడు బయలుపడతాడు.

13. ప్రభువు నమ్మదగినవాడు. ఆయన మిమ్మును స్థిరపరచి ---------నుండి కాపాడును. (కుడి నుండి)

14. వీరు భోజనము చేయకూడదని ఆజ్ఞ.

16. భ్రష్టత్వము సంభవించి ఈ పాపపురుషుడు బయలుపడతాడు.

18. సమాధానకర్తయగు ప్రభువు తానే ----------ప్రతి విధముచేతను మీకు సమాధానము అనుగ్రహించును గాక (కుడి నుండి)

**నిలువు**

1. ఎక్కడ దేవుడు కూర్చుండును?

2. పౌలు బోధించిన విధులను ఎలా చేపట్టాలని సంఘస్థులకు బోధిస్తున్నారు?

3. దేని చేత ధర్మవిరోధిని దేవుడు సంహరిస్తాడు. (క్రింద నుండి)

4. ఇది చేయుటలో విసుకవద్దు.

5. దేవుడు వీరి యందు ప్రశంసింపబడుటకు – దేవునెరగిన వారిని, సువార్తకు లోబడని వారిని – తన ప్రభావమందలి, మహిమనుండియు పారదోలి, నిత్యనాశనమను దండనకు గురిచేస్తాడు.

7. ఆయన ----- నుండియు, ఆయన ప్రభావమందలి మహిమ నుండియు పారద్రోలబడును.

9. ఈ విధంగా నడచుకొను ప్రతి సహోదరుని యొద్ద నుండి తొలగిపోవలెనని ఆజ్ఞ


10. దేవుని రాజ్యమునకు దేని నిమిత్తము ఓర్చుకొనుట న్యాయము?

12. సొంతముగా ------ ఆహారము భుజింపవలెను (క్రింద నుండి)

15. ఆయన ప్రభావమందలి మహిమ నుండి పారదోలబడితే వచ్చే దండన.

17. చేవ్రాతతో వందనము. ఇది ప్రతి పత్రికయందును అదే ---------

వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ, తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి



# ప్రేమకు నిర్వచనం...

ప్రేమకు అర్థం తెలియని ప్రజలు ప్రేమవెంట పడుతున్నారు...
ప్రేమకు అర్థం చూపిన దేవుడు నిన్ను తన వెంట రమ్మంటున్నాడు...

సోదర లోకం వెంట తిరుగకురా !

లోకములో లేదు ప్రేమ , ప్రేమలో లేదు లోకము...
నిన్ను చూస్తూ చేతులు చాపుతున్నాడు సర్వసృష్టిని చేసినవాడు...
సర్వమైయున్నవాడు నీకొరకు  సర్వము వదులుకుని వచ్చినవాడు...

ఒక్కసారి చూడు ఆ సర్వేశ్వరుని సృష్టిలో కనిపిస్తుంది ప్రేమ...

ప్రేమ అంటే ఏంటో తెలియని లోకంలో పడి దూరం కాకు దేవునికి ...
లోక రక్షకుని విడిచి నిత్య నరకానికి చేరుకోకు...
ప్రేమకు అర్థం చెప్పినవాడు...
ప్రేమను సిలువలో చూపించినవాడు..
ఆ దేవాది దేవుడే..
ఆ ప్రేమగల ప్రభువు దగ్గరకు రా...
ఆ నిత్యసంతోషమైన పరలోకం పొందుకో సోదరా...

– మాధురి చెరుకు, మల్కాజ్‌గిరి

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

"ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును". రేపటి గురించి, భవిష్యత్తు గురించి చింత వద్దు అని ఈ వాక్యభాగంలో యేసు ప్రభువు తెలియచేస్తున్నారు (మత్తయి 6:25-34). చింత అనే పదము 7 సార్లు ఈ వాక్యభాగంలో వాడబడింది, అంటే ఎంత ప్రాముఖ్యమైనదో ఆలోచించాలి. నిజమే మనం ఈ దినం కోసం జీవించడం మానేసి రేపటిలోనో లేదంటే నిన్నటిలోనో జీవిస్తూ చింతను చెంతనే పెట్టుకొని బ్రతుకుతూ ఉంటాం. మన చేతిలో లేనిది, మనం మార్చుకోలేనిది రేపటి దినం, అది దేవుని చేతిలో ఉన్నది. కాబట్టి దేవుని చేతిలో ఉన్నది, దేవునికి మాత్రమే సాధ్యమైనది మన చేతిలోనికి తీసుకొని ఎందుకు చింతించడం? ఎందుకు చితికి చేరువ? చింత వద్దు కానీ మంచి ప్రణాళిక ఉండాలి. చింత మనలను బలహీన పరుస్తుంది, ప్రణాళిక సిద్ధపరుస్తుంది. ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును, మన తండ్రికి తెలియును అనే విషయం మనకు ఎంతో బలమును ఇస్తుంది, చింతను దూరం చేస్తుంది. మనకు కావలిసినవి ఏర్పాటు చేయడం దేవుని పని, ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకడం మన పని. మనం చింత పడడానికి సమయం లేకుండా ఆయన రాజ్యమును నీతిని వెదుకుదాం. రేపటినిగూర్చి చింతింపకుడి; రేపటి దినము దాని సంగతులనుగూర్చి చింతించును, మనము చింతను చెంతకు రానివ్వక దేవుని చెంతకు చేరుదాం. "ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయుడి" (1 పేతురు 5:7).

దేవుడు మనలను మెండుగా దీవించును గాక!

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. మూడవ విడత స్టాఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లించగలిగిన దానిని బట్టి
3. రెండవ విడత స్టాఫ్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ అలవెన్స్ చెల్లించగలిగిన దానిని బట్టి

**ప్రార్థించండి**

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తవడం కొరకు
2. మహేశ్వరం ప్రాపర్టీ పనులకు అవసరమైన రూ. 5 లక్షల కొరకు
3. ఈ ఆర్థిక సంవత్సరం ఎలాంటి లోటు లేకుండా ముగించులాగున
4. ఈ ఆర్థిక సంవత్సరం అంతర్గత ఆడిట్ పూర్తి చేయలాగున

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు

సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
|---|---|---|---|
| Feb-22 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| Opening Balance | 1,738 | Field Staff Salaries | 4,30,962 |
| General Contribution | 5,74,676 | Office Staff Salaries | 1,19,988 |
| Staff Support | 1,14,780 | Staff Health Insurance Phase - III | 47,529 |
| Deficit | 36,628.00 | Staff Children Education Phase - II | 37,500 |
| | | Repairs & Maintenance | 21,855 |
| | | UESI | 25,000 |
| | | NEGF | 3,000 |
| | | Bihar State Support | 16,000 |
| | | Gratuity Fund | 15,988 |
| | | Subsidy to Vidyarthi Velugu | 10,000 |
| **Total** | **7,27,822** | **Total** | **7,27,822** |
| **OTHER FUNDS** | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| UESI (Support from EGF's) | 2,03,400 | UESI | 2,03,400 |
| | | | |
| **Total** | **2,03,400** | **Total** | **2,03,400** |



# A Godly Woman

A woman of beauty
A woman of grace
A woman of excellence
Beholding God's face
She walks with the Lord
With Integrity
Knowing her purpose And destiny
No matter what happens
She walks in God's love Reflecting
the beauty
Of her Father above

*- M.S Lowndes*

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)